# శుభోదయం

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

అమరావతి,హైదరాబాద్, సంపుటి : 02, సంచిక : 29, పేజీలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు (6281773157) శుక్రవారం - 18 - ఏప్రిల్ - 2025


## పన్నెండేళ్ల వయసులోనే గిన్నిస్ బుక్ రికార్డ్ సాధించిన బాలుడు



అమరావతి : పిట్ట కొంచెం కూత ఘనం అనే సామెతను మళ్ళీ ఒకసారి ఊహించుకుంటే, దానికి తగిన ఉదాహరణగా నిలుస్తున్నాడు బాపట్ల జిల్లాకు చెందిన 12 ఏళ్ల చిన్నారి జోయెల్ విల్సన్. సాధారణంగా ఈ వయసులో పిల్లలు ఆటలతో కాలం గడుపుతారు. కానీ జోయెల్ మాత్రం సంగీతాన్ని మిగతా..2లో

## కశ్మీర్ ఎప్పటికీ మా జీవనాడి: పాక్ ఆర్మీ చీఫ్



- ఇస్లామాబాద్‌లో ఓవర్సీస్ పాకిస్థానీస్ కన్వెన్షన్
- కశ్మీర్ ను విస్మరించబోమని పాక్ ఆర్మీ చీఫ్
- జనరల్ అసిమ్ మునీర్ పునరుద్ఘాటన
- విదేశాల్లోని పాకిస్థానీయులు దేశ రాయబారులని వ్యాఖ్య
- పాకిస్థాన్ ఏర్పాటు గాథను పిల్లలకు చెప్పాలని సూచన

న్యూఢిల్లీ : పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ జనరల్ అసిమ్ మునీర్ మరోసారి కశ్మీర్ అంశంపై కీలక వ్యాఖ్యలు చేశారు. కశ్మీర్ తమకు జీవనాడి వంటిదని, దాన్ని ఎన్నటికీ విస్మరించే మిగతా..2లో

## డ్రైవర్ల పనిగంటలపై ప్రభుత్వాలకు సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు



న్యూఢిల్లీ : ఇటీవల కాలంలో భారతదేశంలో ప్రపంచ దేశాలతో పోలిస్తే రోడ్డు ప్రమాదాలు అంతకంతకూ పెరుగుతున్నాయి. ఈ ప్రమాదాలు జరగడానికి అనేక కారణాలు ఉన్నాయి. అందులో పని గంటలు కూడా ఓ కారణం. ఎక్కువ సేపు డ్రైవింగ్ చేయడం వల్ల డ్రైవర్లు అలసిపోతుంటారు. నిద్రలోకి జరుకోవడం, తీవ్ర నీరసం కారణంగా ప్రమాదాలు జరుగుతున్నాయి.



## ప్రధాని ఈ అంశాలపై క్లారిటీ ఇచ్చి రావాలి.. మోడీ ఏపీ టూర్ పై వైఎస్ షర్మిల విమర్శలు

అమరావతి : : ఆనాడు మట్టి కొట్టి, ఇప్పుడు సున్నం కొట్టడానికి వస్తున్నారా అని, రాజధాని అంశ ంలో ఇచ్చిన హామీ మర్చిపోయారా? అని ప్రధాని మో డీని ఉద్దేశించి ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ ష ర్మిల అన్నారు. మోడీ ఆంధ్ర పర్యటన పై స్పం ది స్తూ.. ట్విట్టర్ వేదికగా తీవ్ర స్థాయిలో విరుచుక పడ్డారు. మిగతా..2లో

# 'నా విజన్ అదే'..

### తెలంగాణలో మరో భారీ పెట్టుబడి.. వ్యాపార దిగ్గజం మారుబెనీతో ఒప్పందం



### పెట్టుబడులే లక్ష్యంగా 8 రోజుల పాటు పర్యటించనున్నారు

- దేశంలోనే మొట్టమొదటి నెట్ జీరో సిటీగా ఫ్యూచర్ సిటీ అభివృద్ధి
- దాదాపు రూ. 1,000 కోట్ల ప్రారంభ పెట్టుబడితో మారుబెనీ కంపెనీ ఈ ప్రాజెక్టును చేపట్టనుంది
- ప్రపంచవ్యాప్తంగా దాదాపు 50,000 మందికి పైగా ఉద్యోగులను నియమించింది.
- నెక్స్ట్ జనరేషన్ ఇండస్ట్రియల్ పార్క్ ను అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనలు తయారు
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంచుకున్న దార్శనికతకు మారుబేని నెక్స్ట్ జనరేషన్ బిజినెస్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ దై సకాకురా అభినందించారు.
- మారుబేనికి ప్రభుత్వం తరపున తగినంత మద్దతు ఉంటుందని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు.
- టోక్యోలోని వందేళ్ల నాటి ఇండియా హౌజ్‌లో ఇచ్చిన విందులో సీఎం రేవంత్ బృందం

హైదరాబాద్ : సీఎం రేవంత్ రెడ్డి బృందం జపాన్ పర్యటనలో తొలి రోజునే కీలకమైన పెట్టుబడుల ఒప్పందం కుదిరింది. తెలంగాణ అభివృద్ధి కోసం ఎందాకైనా ఎక్కడికైనా అంటోన్న సీఎం రేవంత్ జపాన్ పర్యటన కొనసాగుతోంది. పెట్టుబడులే లక్ష్యంగా 8 రోజుల పాటు పర్యటించనున్నారు.ఇక జపాన్‌లో ల్యాండ్ అవ్వగానే అక్కడి భారత రాయబారి శిబు జార్జ్.. సీఎం సహా అధికారులకు ఆతిథ్య విందు ఇచ్చారు. టోక్యోలోని



మిగతా..2లో

### మా దగ్గర రెండు రకాల గుర్రాలు ఉన్నాయి...

## మొత్తం మార్చేస్తాం: రాహుల్ గాంధీ

- గుజరాత్ తో పార్టీని బలోపేతం చేసేందుకు కాంగ్రెస్ కసరత్తు
- బీజేపీ, ఆరెస్సెస్ ను ఓడించే శక్తి కాంగ్రెస్ కు మాత్రమే ఉందన్న రాహుల్



మార్పు గుజరాత్ నుంచే ప్రారంభమవుతుందని వ్యాఖ్య

## టన్నెల్ ప్రమాదంపై కీలక ప్రకటన చేయనున్న తెలంగాణ ప్రభుత్వం...?



- రెండు నెలల క్రితం సొరంగం పైకప్పు కూలి
- 8 మంది గల్లంతు,
- ఇద్దరి మృతదేహాలు వెలికితీత
- ముగింపు దశలో సొరంగంలో సహాయక చర్యలు!
- మిగిలిన ఆరుగురి ఆచూకీ లభించకపోతే 'మరణించినట్లు' ప్రకటించే సూచనలు




## లిక్కర్ కేసు... సిట్ విచారణకు డుమ్మా కొట్టిన విజయసాయిరెడ్డి

- విచారణకు వస్తానని సిట్ అధికారులకు తెలిపిన విజయసాయిరెడ్డి
- విజయసాయి విచారణ కోసం అన్ని ఏర్పాట్లు చేసిన సిట్ అధికారులు
- తాను విచారణకు రావడం లేదని సమాచారం పంపిన విజయసాయి

## గోశాలకు రావాలని టీడీపీ సవాల్...

### సిద్ధమన్న భూమన, తిరుపతిలో హైటెన్షన్..!



అమరావతి : టీటీడీ మాజీ ఛైర్మన్, వైసీపీ నేత భూమన కరుణాకరరెడ్డి నివాసం వద్ద ఉద్రిక్తత నెలకొంది. ఎస్వీ గోశాలకు బయలుదేరిన భూమనతో పాటు ఆ పార్టీ నేతలను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసుల తీరుపై 2లో

## టీడీపీ ఎంపీ, కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడుకు ప్రతిష్టాత్మక అవార్డు




అమరావతి : తెలుగుదేశం పార్టీ ఎంపీ, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అరుదైన గౌరవాన్ని సొంతం చేసుకున్నారు. వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ ప్రకటించిన 'గ్లోబల్ యంగ్ లీడర్స్ 2024' జాబితాలో ఆయనకు స్థానం లభించింది. ప్రపంచవ్యాప్తంగా తమ రంగాల్లో ప్రభావశీలంగా పనిచేస్తున్న యువ నాయకులను ఈ ఫోరం ఎంపిక చేస్తూ మిగతా..2లో

# ఏపీలో ఎస్సీ వర్గీకరణ ఆర్డినెన్స్ జారీ

- ఇటీవలే ఎస్సీ వర్గీకరణ ముసాయిదా ఆర్డినెన్స్ కు కేబినెట్ ఆమోదం
- తాజాగా గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ఆమోదంతో గెజిట్‌ను జారీ
- ఈ మేరకు న్యాయశాఖ కార్యదర్శి ప్రతిభాదేవి ఉత్తర్వులు



అమరావతి : రెండు రోజుల కిందట ఏపీ సీఎం చంద్రబాబు అధ్యక్షతన సమావేశమైన రాష్ట్ర కేబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న షెడ్యూల్డ్ కులాల (ఎస్సీ) వర్గీకరణకు సంబంధించిన ముసాయిదా మిగతా..2లో

## రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని పడగొట్టాల్సిన అవసరం లేదు... బంగ్లాదేశ్ తరహాలో ప్రజలే పడగొడతారు



- ఎంతోమంది నియంతలకు ప్రజలు గుణపాఠం చెప్పారన్న కేటీఆర్
- సుప్రీంకోర్టు వ్యాఖ్యలతో మరో ముఖ్యమంత్రి అయితే రాజీనామా చేసేవారని వ్యాఖ్యలు
- రేవంత్ రెడ్డి విదేశాల్లో జల్సాలు చేస్తుంటే ప్రజలు ఆక్రోశిస్తారని వెల్లడి

## వక్ఫ్ సవరణ చట్టంపై తెలంగాణ బీజేపీ ఆఫీసులో వర్క్‌షాప్



హైదరాబాద్ : వక్ఫ్ బోర్డ్ సవరణ చట్టంపై తమ పార్టీ నేతలకు అవగాహన కల్పించేందుకు తెలంగాణ బీజేపీ కసరత్తు చేస్తోంది. ఈ నేపథ్యంలోనే హైదరాబాద్ లోని పార్టీ ఆఫీసులో వర్క్ షాప్ నిర్వహించారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అధ్యక్షతన ఈ వర్క్ షాప్ నిర్వహించారు. చట్టంపై పార్టీ నేతలకు అవగాహన ఉండాలని వర్క్ షాప్ నిర్వహించినట్టు తెలుస్తోంది.

## చార్జీలు పెంచే యోచనలో మెట్రో.. నష్టాలే కారణమంటున్న అధికారులు



- ప్రభుత్వానికి ప్రతిపాదన చేసిన మెట్రో
- ఇటీవల బెంగళూరు మెట్రో చార్జీలు 44 శాతం పెంపు
- హైదరాబాద్ లో చార్జీల పెంపు ఏమేరకు ఉంటుందనే దానిపై నో క్లారిటీ

హైదరాబాద్ : నగరంలో ట్రాఫిక్ చిక్కులు, అనారోగ్యానికి కారణమయ్యే కాలుష్య బెడదను తప్పించుకోవడానికి సిటీవాసులకు ఉన్న ఏకైక సాధనం మెట్రో.. సిటీలో తక్కువ ఖర్చుతో సుఖంగా ప్రయాణం చేయడం మెట్రోతోనే సాధ్యం. ముఖ్యంగా ఈ వేసవిలో ఏసీ వాహనంలో ప్రయాణించాలంటే ఖర్చు తడిసిమోపెడవుతుంది. అందుకే జంట నగరాల పరిధిలో మిగతా..2లో

శుభోదయం
శుక్రవారం - 18 - ఏప్రిల్ - 2025

## పన్నెండేళ్ల వయసులోనే
# గిన్నిస్ బుక్ రికార్డ్ సాధించిన బాలుడు

మొదటి పేజి తరువాయి

తన జీవనశైలిగా మార్చుకుని, గిన్నిస్ వరల్డ్ రికార్డులో తన పేరు నమోదయ్యేలా చేశాడు.

స్వరాలతో ప్రపంచ దృష్టిని ఆకర్షించిన జోయెల్

బాపట్ల జిల్లా కర్లపాలెం మండలం బిడారుదిబ్బ గ్రామానికి చెందిన జోయెల్ విల్సన్ ప్రస్తుతం విజయవాడలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో ఆరో తరగతి చదువుతున్నాడు. చిన్నతనంనుండి సంగీతంపై ఆసక్తితో ఎదిగిన జోయెల్, హాలెల్ మ్యూజిక్ అకాడమీ ద్వారా కీబోర్డు శిక్షణ పొందడం ప్రారంభించాడు. గత ఏడాది డిసెంబర్‌లో జరిగిన అంతర్జాతీయ స్థాయి ఆన్‌లైన్ సంగీత పోటీల్లో, అతను కేవలం ఒక నిమిషంలో మూడు సరళి స్వరాలను కీబోర్డుపై ప్లే చేయడం ద్వారా గిన్నిస్ బుక్ లో స్థానం సంపాదించాడు. ప్రపంచవ్యాప్తంగా 18 దేశాల నుంచి 1090 మంది పాల్గొన్న ఈ పోటీలో, 1046 మంది మాత్రమే గిన్నిస్ రికార్డుకు అర్హులయ్యారు. అందులో జోయెల్ ఒకడు కావడం గర్వకారణం.

గిన్నిస్ గుర్తింపు

ఈ ఘనతకు గుర్తింపుగా గిన్నిస్ సంస్థ నుంచి ప్రశంసా పత్రం అందింది. అంతేకాదు, లండన్ స్కూల్ ఆఫ్ మ్యూజిక్ లో ప్రత్యేక శిక్షణకు ఎంపికై, ప్రపంచస్థాయిలో సంగీతాన్ని మరింత లోతుగా నేర్చుకునే అవకాశం పొందాడు. అతని తల్లిదండ్రులు విల్సన్ బాబు మరియు ప్రత్యూష, జోయెల్ విజయానికి నిలువెత్తు ఆదర్శంగా నిలిచారు. చిన్న వయస్సులోనే తమ ఊరి పేరును గిన్నిస్ బుక్‌లో ఎక్కించిన బాలుడిపై స్థానికులు ప్రశంసల జల్లు కురిపించారు. రానున్న రోజుల్లో ప్రపంచ సంగీతంలో జోయెల్ తనదైన ముద్ర వేయాలని కోరుకుంటున్నారు.

# కశ్మీర్ ఎప్పటికీ మా జీవనాడి: పాక్ ఆర్మీ చీఫ్

మొదటి పేజి తరువాయి

ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. ఇస్లామాబాద్‌లో జరిగిన ఓవర్సీస్ పాకిస్థానీస్ కన్వెన్షన్‌లో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. అంతర్జాతీయ వేదికలపై పలుమార్లు వ్యతిరేకత ఎదురైనప్పటికీ, కశ్మీర్ విషయంలో పాకిస్థాన్ తన పాత వైఖరినే కొనసాగిస్తున్నట్లు మునీర్ మాటలు సూచిస్తున్నాయి. కశ్మీర్ అంశంపై తమ వైఖరి చాలా స్పష్టంగా ఉందని మునీర్ పునరుద్ఘాటించారు. "కశ్మీర్ సోదరులను మేం అలా వదిలేయం" అంటూ కశ్మీర్‌పై తమ విధానంలో మార్పు లేదని ఆయన తేల్చిచెప్పారు. ఈ వ్యాఖ్యల ద్వారా కశ్మీర్ అంశాన్ని పాకిస్థాన్ అంత తేలిగ్గా వదిలిపెట్టదని ఆయన మరోసారి సంకేతాలు పంపారు. ఈ సమావేశంలో విదేశాల్లో నివసిస్తున్న పాకిస్థానీయులను ఉద్దేశించి మునీర్ ప్రసంగించారు. "విదేశాల్లో ఉన్న మీరంతా పాకిస్థాన్ రాయబారులు. మీరు ఉన్నతమైన భావజాలం, సంస్కృతికి చెందినవారనే విషయాన్ని మర్చిపోవద్దు. హిందువులతో పోలిస్తే మన సంస్కృతి, సంప్రదాయాలు, ఆశయాలు భిన్నమని మన పూర్వీకులు భావించారు. అదే రెండు దేశాల సిద్ధాంతానికి పునాది వేసింది. ఈ దేశం కోసం మన పెద్దలు ఎంతో పోరాడారు. ఈ గాథను తర్వాతి తరాలకు చెప్పడం మర్చిపోవద్దు. అప్పుడే వారికి పాకిస్థాన్‌తో ఉన్న బంధం బలంగా ఉంటుంది" అని అన్నారు. దేశంలో ఉగ్రవాద కార్యకలాపాల వల్ల పెట్టుబడులు రాకపోవచ్చని కొందరు భయపడుతున్నారని ప్రస్తావిస్తూ, "ఉగ్రవాదులు దేశ భవిష్యత్తును హరించగలరని మీరు భావిస్తున్నారా?" అని మునీర్ పరోక్షంగా ప్రశ్నించారు. పాకిస్థాన్‌కు బలోచిస్థాన్ గర్వకారణమని కూడా ఆయన వ్యాఖ్యానించారు.

## డ్రైవర్ల పనిగంటలపై
# ప్రభుత్వాలకు సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు

మొదటి పేజి తరువాయి

ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. డ్రైవర్లకు పనిగంటల విధానం అమలుపై రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలతో సమావేశాలు ఏర్పాటు చేయాలని కేంద్ర రోడ్డు రవాణ, రహదారుల మంత్రిత్వ శాఖకు సుప్రీంకోర్టు సూచించింది. ప్రమాదంలో గాయపడిన వారికి సత్వరమే చికిత్స అందించేందుకు వీలుగా మార్గదర్శకాలను రూపొందించాలని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలను ఆదేశించింది. ఇందుకోసం ఆరు నెలల గడువును విధించింది. ఈ మేరకు జస్టిస్ అభయ్ ఒకా, జస్టిస్ ఉజ్జల్ భుయాన్?తో కూడిన ద్విసభ్య ధర్మాసనం చెప్పింది. "దేశంలో రోడ్డు ప్రమాదాలు పెరిగిపోతున్నాయి. ఇందుకు అనేక కారణాలు ఉన్నాయి. ఈ ప్రమాదాల్లో గాయపడినవారిలో చాలా మందికి సత్వరం చికిత్స అందడం లేదు. ఇంకా కొన్ని ఘటనల్లో గాయపడకపోయినా వాహనాల్లోనే చిక్కుకుపోతున్నారు. అందుకే వీరిని వేగంగా సాయం అందించే విధంగా ప్రతి రాష్ట్రం, కేంద్ర పాలిత ప్రాంతం నిబంధనలు రూపొందించాలి." అని సుప్రీంకోర్టు పేర్కొంది.

## మా దగ్గర రెండు రకాల గుర్రాలు ఉన్నాయి...
# మొత్తం మార్చేస్తాం: రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ : గుజరాత్ లో పార్టీని బలోపేతం చేసే దిశగా కాంగ్రెస్ పార్టీ కసరత్తు చేస్తోంది. పలు రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి దిగజారుతున్న నేపథ్యంలో... ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షాల సొంత రాష్ట్రం గుజరాత్ లో సత్తా చాటి పునర్వైభవాన్ని సాధించాలనే కృత నిశ్చయంతో ఉంది. గుజరాత్ లో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడం గురించి ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ మాట్లాడుతూ... బీజేపీ, ఆరెస్సెస్ ను కేవలం కాంగ్రెస్ మాత్రమే ఓడించగలదని చెప్పారు. గుజరాత్ పర్యటనలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. మార్పు గుజరాత్ నుంచే ప్రారంభమవుతుందని రాహుల్ అన్నారు. పార్టీ అంతర్గత సమస్యలను పరిష్కరించేందుకు నూతన నాయకత్వాన్ని తీసుకొస్తామని చెప్పారు. ప్రస్తుతం జరుగుతున్న పోరాటం కేవలం రాజకీయపరమైనదే కాదని, సిద్ధాంతపరమైనది కూడా అని తెలిపారు. బీజేపీ, ఆరెస్సెస్ లకు కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్రమే ఓడిస్తుందనే విషయం ప్రజలకు కూడా తెలుసని చెప్పారు. నేతల మధ్య ఆధిపత్య పోరు పార్టీని దెబ్బతీస్తోందని రాహుల్ అన్నారు. తమ వద్ద రెండు రకాల గుర్రాలు ఉన్నాయని... వీటిలో ఒక రకం రేసు గుర్రాలని, రెండో రకం పెళ్లిళ్లకు తీసుకెళ్లే గుర్రాలని తెలిపారు. పెళ్లిళ్లకు వెళ్లాల్సిన గుర్రాలను కాంగ్రెస్ పార్టీ కొన్నిసార్లు రేసులకు పంపుతోందని... రేసు గుర్రాలను కొన్నిసార్లు పెళ్లిళ్లకు పంపుతోందని చెప్పారు. ఈ గుర్రాలను విభజించాల్సిన అవసరం ఉందని... పరిస్థితిని మారుస్తామని తెలిపారు. సరైన నేతలకు సరైన బాధ్యతలను అప్పగిస్తామని అన్నారు. కొందరు నేతలు బీజేపీకి దగ్గరగా ఉంటున్నారని... అలాంటి వారిని దూరం పెట్టాల్సిన అవసరం ఉందని చెప్పారు.

# టన్నెల్ ప్రమాదంపై కీలక ప్రకటన చేయనున్న తెలంగాణ ప్రభుత్వం...?



హైదరాబాద్ : నాగర్‌కర్నూల్ జిల్లా దోమలపెంట వద్ద శ్రీశైలం ఎడమగట్టు కాలువ (ఎస్ఎల్‌బీసీ) సొరంగంలో సుమారు రెండు నెలల క్రితం జరిగిన ఘోర ప్రమాదానికి సంబంధించిన సహాయక చర్యలు తుది దశకు చేరుకున్నాయి. సొరంగం పైకప్పు కూలిన ఘటనలో గల్లంతైన ఆరుగురు కార్మికుల ఆచూకీ ఇంకా లభ్యం కాలేదు. రానున్న మూడు, నాలుగు రోజుల్లో మిగిలిన శిథిలాల తొలగింపు పూర్తయ్యాక కూడా వారి జాడ తెలియకపోతే, వారిని చట్టప్రకారం మరణించినట్లుగా (%ూతీవంబవివం ఐఝుం%) ప్రకటించే అవకాశాలున్నాయని తెలుస్తోంది. ఫిబ్రవరి 22న జరిగిన ఈ దుర్ఘటనలో మొత్తం ఎనిమిది మంది కార్మికులు గల్లంతయ్యారు. వీరిలో ఇద్దరి మృతదేహాలను సహాయక బృందాలు ఇప్పటికే వెలికితీశాయి. అప్పటి నుంచి, గల్లంతైన మిగిలిన ఆరుగురి కోసం ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్, సింగరేణి, రైల్వే, హైడ్రా వంటి 11 సంస్థల బృందాలు గత రెండు నెలలుగా అవిశ్రాంతంగా శ్రమిస్తున్నాయి. సొరంగంలో నిరంతరాయంగా ఊరుతున్న నీరు, భారీగా పేరుకుపోయిన బురద, రాళ్లు, లోహపు శకలాలు సహాయక చర్యలకు తీవ్ర అంతరాయం కలిగిస్తున్నాయి. మొత్తం 324 మీటర్ల మేర సొరంగం పైకప్పు కూలిపోగా, ఇప్పటివరకు దాదాపు 288 మీటర్ల మేర శిథిలాలను తొలగించారు. ఇంకా 36 మీటర్ల భాగంలోని శిథిలాలను తొలగించాల్సి ఉందని అధికారులు తెలిపారు. "కూలిన ప్రాంతంలో చివరి 43 మీటర్ల భాగాన్ని జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా (జీఎస్ఐ), ఇతర ఏజెన్సీలు అత్యంత ప్రమాదకరమైన 'నో మ్యాన్స్ జోన్'గా గుర్తించాయి. అక్కడ ఎలాంటి ఆపరేషన్ చేయడం సాధ్యం కాదు. ఆ ప్రాంతంలో యంత్రాలతో పనులు చేపడితే సహాయక సిబ్బందికే ముప్పు వాటిల్లుతుందని నిపుణులు హెచ్చరించారు" అని ఎస్ఎల్‌బీసీ ప్రత్యేక అధికారి శివ శంకర్ లోతేటి బుధవారం మీడియాకు వివరించారు. రానున్న 3-4 రోజుల్లో మిగిలిన 36 మీటర్ల శిథిలాలను తొలగిస్తామని, అక్కడ కూడా కార్మికుల ఆచూకీ లభించకపోతే, తదుపరి చర్యల కోసం ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తామని అధికారులు పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, క్లిష్టమైన చివరి 50 మీటర్ల భాగంలో (క్రిటికల్ జోన్) సాంకేతిక సాధ్యాసాధ్యాలను పరిశీలించి, మృతదేహాలను వెలికితీసే మార్గాలను అన్వేషించేందుకు తెలంగాణ ప్రభుత్వం బుధవారం 11 మంది సభ్యులతో కూడిన ఒక సాంకేతిక నిపుణుల కమిటీని నియమిస్తూ జీవో జారీ చేసింది. "గల్లంతైన ఆరుగురు కార్మికుల మృతదేహాలను గుర్తించి, వెలికితీసి, వారి కుటుంబాలకు అప్పగించాలని రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. వారు క్లిష్టమైన జోన్‌లోని బురదలో కూరుకుపోయి ఉండే అవకాశం ఉంది" అని జీవోలో ప్రభుత్వం పేర్కొంది. ఒకవేళ అన్ని ప్రయత్నాలు విఫలమై, కార్మికుల ఆచూకీ లభించని పక్షంలో, చట్టపరమైన ప్రక్రియలను పూర్తి చేసి, వారిని 'మరణించినట్లుగా భావించి' ప్రకటించడమే ప్రభుత్వానికి మిగిలిన మార్గమని సంబంధిత వర్గాలు అంటున్నాయి. అనంతరం, ప్రభుత్వం ప్రకటించిన రూ. 25 లక్షల ఎక్స్‌గ్రేషియాను మృతుల కుటుంబాలకు అందజేయనున్నారు. అత్యంత ప్రతికూల పరిస్థితుల్లో సహాయక చర్యలు చేపట్టడం చాలా కష్టతరంగా మారిందని అధికారులు చెబుతున్నారు.

# తెలంగాణలో మరో భారీ పెట్టుబడి.. వ్యాపార దిగ్గజం మారుబెనీతో ఒప్పందం

మొదటి పేజి తరువాయి





వందేళ్ల నాటి ఇండియా హౌజ్‌లో ఇచ్చిన విందులో సీఎం రేవంత్ బృందంతో పాటు పలువురు తమిళనాడుకు చెందిన ఎంపీలు పాల్గొన్నారు. వివిధ అంశాలపై రాయబారి, తమిళ ఎంపీలతో సీఎం రేవంత్ చర్చించారు. సీఎం రేవంత్ రెడ్డి బృందం జపాన్ పర్యటనలో తొలి రోజునే కీలకమైన పెట్టుబడుల ఒప్పందం కుదిరింది. జపాన్ కు చెందిన వ్యాపార దిగ్గజం మారుబెనీ కంపెనీ తెలంగాణలో పెట్టుబడులకు ముందుకొచ్చింది. హైదరాబాద్ ఫ్యూచర్ సిటీలో నెక్స్ట్ జనరేషన్ ఇండస్ట్రియల్ పార్క్‌ను ఏర్పాటు చేసేందుకు మారుబేని కంపెనీ సంసిద్ధత వ్యక్తం చేసింది. టోక్యోలో ఆ కంపెనీ ప్రతినిధులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలుసుకున్నారు. ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలు, పెట్టుబడులపై చర్చించారు. ముఖ్యమంత్రి కార్యాలయం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. దాదాపు రూ. 1,000 కోట్ల ప్రారంభ పెట్టుబడితో మారుబెనీ కంపెనీ ఈ ప్రాజెక్టును చేపట్టనుంది. దశల వారీగా ఫ్యూచర్ సిటీలో 600 ఎకరాల్లో ప్రపంచ స్థాయి, నెక్స్ట్ జనరేషన్ ఇండస్ట్రియల్ పార్క్ ను అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనలు తయారు చేసుకుంది. అందుకు సంబంధించిన లెటర్ ఆఫ్ ఇంటెంట్ పై ముఖ్యమంత్రి సమక్షంలో ప్రభుత్వ అధికారులు, కంపెనీ ప్రతినిధులు సంతకాలు చేశారు. జపాన్ కంపెనీలతో పాటు ఇతర మల్టీ నేషనల్ కంపెనీలు హైదరాబాద్‌లో తమ తయారీ ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు వీలుగా ఈ ఇండస్ట్రియల్ పార్క్ అభివృద్ధి చేస్తారు. దీంతో దాదాపు రూ. 5,000 కోట్లకు పైగా పెట్టుబడును ఆకర్షించే అంచనాలున్నాయి. మారుబేని ఇండస్ట్రియల్ పార్క్ ప్రధానంగా ఎలక్ట్రానిక్స్, గ్రీన్ ఫార్మా, ప్రెసిషన్ ఇంజనీరింగ్, ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాలపై దృష్టి పెడుతుంది. అధునాతన తయారీ రంగాల్లో విదేశీ పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు నైపుణ్యం కలిగిన ఉపాధి అవకాశాలను సృష్టించాలనే తెలంగాణ లక్ష్యాలకు అనుగుణంగా ఈ ప్రాజెక్టు చేపడుతారు. చర్చల సందర్భంగా ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో కొత్తగా అభివృద్ధి చేస్తున్న ఫ్యూచర్ సిటీకి మారుబేనికి స్వాగతం పలికారు. ద

ఫ్యూచర్ సిటీలో అభివృద్ధి చేసే మొట్టమొదటి పార్కు ఇదేనని అన్నారు. దీంతో తెలంగాణలో దాదాపు 30 వేల ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగ అవకాశాలు అందుబాటులోకి వస్తాయని, జీవనోపాధి మెరుగుపడుతుందని సీఎం రేవంత్ అన్నారు.తెలంగాణలో వ్యాపారానికి అనువైన అవకాశాలున్నాయని మారుబేనికి ప్రభుత్వం తరపున తగినంత మద్దతు ఉంటుందని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు. దేశంలోనే మొట్టమొదటి నెట్ జీరో సిటీగా ఫ్యూచర్ సిటీ అభివృద్ధి చెందుతుందని, అందులో మారుబేని పెట్టుబడులకు ముందుకురావటం సంతోషంగా ఉందన్నారు. భారత దేశంతో జపాన్ కు ఏళ్లకేళ్లుగా ఉన్న స్నేహ సంబంధాల దృష్ట్యా పెట్టుబడిదారులు తెలంగాణను తమ స్వస్థలంగానే భావిస్తారని ముఖ్యమంత్రి మాటిచ్చారు.తెలంగాణ, హైదరాబాద్ ను అభివృద్ధి చేసేందుకు ముఖమంత్రి రేవంత్ రెడ్డి ఎంచుకున్న దార్శనికతకు మారుబేని నెక్స్ట్ జనరేషన్ బిజినెస్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ దై సకాకురా అభినందించారు. తెలంగాణలో పెట్టుబడులకు ఆసక్తి ప్రదర్శించారు. అక్కడున్న అవకాశాలను వినియోగించుకునేందుకు ముందువరుసలో ఉంటామని అన్నారు. మారుబేని కంపెనీ ప్రపంచవ్యాప్తంగా 65 దేశాలలో 410 కి పైగా గ్రూప్ కంపెనీల ద్వారా వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తోంది. ఆహారం, వ్యవసాయ ఉత్పత్తులు, లోహాలు, గనులు, ఇంధనం, విద్యుత్తు, కెమికల్స్, మౌలిక సదుపాయాలు, ఫైనాన్స్ లీజింగ్, రియల్ ఎస్టేట్, ఏరోస్పేస్, మొబిలిటీ రంగాలలో ఈ కంపెనీ అగ్రగామిగా ఉంది. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 50,000 మందికి పైగా ఉద్యోగులను నియమించింది.

## ప్రధాని ఈ అంశాలపై క్లారిటీ ఇచ్చి రావాలి..
# మోడీ ఏపీ టూర్ పై వైఎస్ షర్మిల విమర్శలు

మొదటి పేజి తరువాయి

ఈ సందర్భంగా షర్మిల.. చెంబేడు నీళ్ళు, గుప్పెడు మట్టి ఇదే అమరావతికి ప్రధాని మోడీ చేసిన సహాయం అని, ఆనాడు గాలి మోటార్లో తిరిగి ఆంధ్రుల నెత్తి మీద మట్టి కొట్టి, ఇప్పుడు మళ్ళీ సున్నం కొట్టడానికి వస్తున్నారు అని సంచలన వ్యాఖ్యలు చేశారు. చివరికి ఆత్మగౌరవం అమరావతిని "మోడీ శంకుస్థాపనల ప్రాజెక్ట్ " కింద మార్చేశారని, రాజధాని నిర్మాణంపై బీజేపీ చేస్తున్నది ఘరానా మోసం అని ఫైర్ అయ్యారు.రాష్ట్రానికి బీజేపీ ద్రోహం చేసిందని, పోలవరం ఎత్తు తగ్గించి తీరని అన్యాయం చేసి.. రూ.15వేల కోట్లు అప్పు ఇచ్చి రాజధానిని ఉద్ధరించినట్లు గొప్పలు చెప్పడం సిగ్గుచేటు అని దుయ్యబట్టారు. నిజంగా అమరావతి పై మోడీ కి చిత్తశుద్ధి ఉంటే 9 ఏళ్లు గాడిదలు కాశారా?, రాజధాని పనులపై ఒక్కనాడైనా బాధ్యతగా అడిగారా?, ఒక్క రూపాయి నిధులైనా అమరావతికి కేటాయించారా?, 3%ూ% గ్రాఫిక్స్ అమలు సంగతేంటని చంద్రబాబును ప్రశ్నించారా? అంటూ ప్రశ్నాస్త్రాలు సంధించారు. అంతేగాక గత వైసీపీ ప్రభుత్వం మూడు రాజధానుల పేరుతో మూడు ముక్కలాట ఆడుతుంటే వేడుక చూసింది మీరు కాదా? అని, ఇది తప్పని మీ దత్తపుత్రుడిని ఎందుకు వారించలేదు? అని నిలదీశారు.అమరావతి రైతుల ఉద్యమం ఢీల్లీ దాకా పాకితే కనీసం స్పందించలేదు ఎందుకు? అని, ఢిల్లీని మించిన రాజధాని కట్టిస్తామని ఇచ్చిన హామీ మరిచిపోయారా? అని ప్రశ్నించారు. ఇచ్చిన హామీలన్నీ బుట్టదాఖలు చేసి ఇప్పుడు మళ్ళీ ఏ మొహం పెట్టుకొని రాజధాని శంకుస్థాపనకు వస్తున్నారో మోడీ సమాధానం చెప్పాలన్నారు. పదేళు దాటినా రాష్ట్రానికి రాజధాని లేదంటే.. ఇందుకు ప్రధాన ముద్దాయి %ూా%1 మోడీ. %ూా%2 చంద్రబాబు . ూా%3 జగన్ మోహన్ రెడ్డి అని హాట్ కామెంట్స్ చేశారు.ఇక వచ్చే నెల 2న అమరావతి పనుల పునఃప్రారంభానికి వస్తున్న ప్రధాని మోడీని ఏపీ కాంగ్రెస్ పార్టీ ఓపక్షాన డిమాండ్ చేస్తున్నామని, ఏపీ నూతన రాజధాని నిర్మాణం విభజన హామీలో ఒకటి అని, కేంద్రమే పూర్తి నిధులతో నిర్మించాల్సిన ప్రాజెక్ట్ అని, ఆంధ్రుల రాజధాని అమరావతికి పూర్తి స్థాయి నిధులు ప్రకటన చేయాలని అన్నారు. 10 ఏళు ప్రత్యేక హోదా ం ఇస్తామని ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలని, వైజాగ్ స్టీల్ ప్లాంటు ూాxూా%లో విలీనంతో పాటు, కడప స్టీల్, వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ, ఇండస్ట్రియల్ కారిడార్ల ఏర్పాటు లాంటి పెండింగ్ విభజన హామీలపై మీ వైఖరి తేల్చాలని, పోలవరం ఎత్తు 45 మీటర్లా? లేక 41 మీటర్లకే పరిమితమా? మోడీ క్లారిటీ ఇవ్వాలని ఏపీ కాంగ్రెస్ చీఫ్ కోరారు.ద

## లిక్కర్ కేసు... సిట్ విచారణకు డుమ్మా కొట్టిన విజయసాయిరెడ్డి

అమరావతి : ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో సిట్ విచారణకు రాజ్యసభ మాజీ సభ్యుడు విజయసాయిరెడ్డి డుమ్మా కొట్టారు. ఈ నెల 18వ తేదీన విచారణకు రావాలంటూ విజయసాయికి సిట్ అధికారులు నోటీసులు పంపారు. అయితే, 18వ తేదీన విచారణకు రాలేనని... ఆ రోజున తనకు ముందే నిర్ణయించుకున్న పనులు ఉన్నాయని... తాను ఒక రోజు ముందుగానే 17వ తేదీన విచారణకు వస్తానని సిట్ అధికారులకు విజయసాయి సమాచారం పంపారు. దీనికి సిట్ అధికారులు అంగీకరించారు. విజయసాయి విచారణ కోసం విజయవాడ పోలీస్ కమిషనర్ ఆఫీస్ లోని సిట్ కార్యాలయంలో అన్ని ఏర్పాట్లు చేశారు. సీపీ కార్యాలయం ఎదుట కూడా భారీ భద్రతను ఏర్పాటు చేశారు. సిట్ విచారణ బృందం కూడా అక్కడకు చేరుకుంది. మధ్యాహ్నం అయినప్పటికీ విజయసాయి అక్కడకు చేరుకోలేదు. విచారణకు విజయసాయి డుమ్మా కొట్టారు. అయితే, కొన్ని కారణాల వల్ల ఈరోజు విచారణకు హాజరుకాలేక పోతున్నానని సమాచారం పంపారు. విచారణకు ఎప్పుడు వస్తాననేది తెలియజేస్తానని చెప్పారు. మరోవైపు మద్యం కేసులో గతంలో సీఐడీ విచారణకు హాజరైన సందర్భంగా మీడియాతో విజయసాయి మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యవహారం అంతా కసిరెడ్డి కనుసన్నల్లోనే నడిచిందని ఆయన వెల్లడించారు. దీనికి సంబంధించి ఎలాంటి సమాచారం కావాలన్నా అధికారులకు అందిస్తానని చెప్పారు.

## రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని పడగొట్టాల్సిన అవసరం లేదు...
# బంగ్లాదేశ్ తరహాలో ప్రజలే పడగొడతారు

హైదరాబాద్ : తమకు రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కూల్చాల్సిన అవసరం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. బంగ్లాదేశ్ తరహాలో ప్రజలే స్వయంగా రోడ్లపైకి వచ్చి ఈ ప్రభుత్వాన్ని గద్దె దింపుతారని ఆయన అన్నారు. ఎందరో నియంతలకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి పూర్తికాలం ముఖ్యమంత్రిగా కొనసాగాలని ఆకాంక్షించారు. కంచ గచ్చిబౌలి భూముల విషయంలో సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యలతో మరొక ముఖ్యమంత్రి అయితే రాజీనామా చేసేవారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిరికిపంద అని కేటీఆర్ విమర్శించారు. ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నాడని దర్శనం వెంకటయ్య అనే దళితుడిని అక్రమంగా జైలుకు పంపారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డికి దమ్ముంటే భద్రత లేకుండా తెలంగాణలోని ఏ ఊరికైనా రావొచ్చని సవాల్ విసిరారు. ప్రజలు ఈ పాలన గురించి ఏమనుకుంటున్నారో తెలుసుకోవాలని సూచించారు. రేవంత్ రెడ్డి విదేశాల్లో విలాసయాత్రలు చేస్తుంటే ప్రజలు తప్పకుండా ఆగ్రహిస్తారని, నిందిస్తారని అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజాస్వామిక స్ఫూర్తి అవసరమని హితవు పలికారు. హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం (హెచ్‌సీయూ)కు సంబంధించి రేవంత్ రెడ్డి ప్రభుత్వం రూ. 10 వేల కోట్ల కుంభకోణానికి పాల్పడిందని కేటీఆర్ పునరుద్ఘాటించారు. ఈ కుంభకోణం వెలుగులోకి రావాలంటే ఆర్బీఐ కూడా విచారణ జరపాలని విజ్ఞప్తి చేశారు. సీబీసీ, సీబీఐ కూడా జోక్యం చేసుకోవాలని కోరారు. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆవేదనను తాను విన్నానని, వారి ఆవేదన నిజమే అయితే తెలంగాణలోని ఆర్థిక దోపిడీపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఫార్ములా ఈ-రేసింగ్ కేసులో తనపై నిరాధార ఆరోపణలు చేసినప్పుడు, తాను విధానపరమైన నిర్ణయం తీసుకున్నానని స్పష్టంగా చెప్పానని, కానీ అధికారులను బలిపశువులను చేయలేదని అన్నారు. ఈ విషయంలో విధానపరమైన నిర్ణయానికి బాధ్యత తనదేనని అన్నారు. మంచి జరిగితే తనది, చెడు జరిగితే అధికారులది అని చెప్పే సంస్కృతి తనకు లేదని అన్నారు. హెచ్‌సీయూ భూవివాదంపై రేవంత్ రెడ్డి కూడా అదే విధంగా స్పందించాలని కోరారు. తనది కాని భూమిని తాకట్టు పెట్టి టీజీఐఐసీ రుణం తీసుకోవడం తప్పు కాదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనలో అధికారులు బలి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

## వక్ఫ్ సవరణ చట్టంపై తెలంగాణ బీజేపీ ఆఫీసులో వర్క్‌షాప్

మొదటి పేజి తరువాయి

జిల్లాకు ముగ్గురు చొప్పున కమిటీలు వేసి ఈనెల 20 నుండి జిల్లాల్లోని నేతలకు, కార్యకర్తలకు చట్టం గురించి వివరించేందుకు జనజాగరణ అభియాన్ కార్యక్రమం నిర్వహించేలా ప్లాన్ సిద్ధం చేశారు. 15 రోజుల పాటూ ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ... వక్ఫ్ బోర్డుతో ఒవైసీ బ్రదర్స్ అనుచరులకే లాభం అని సంచలన వ్యాఖ్యలు చేశారు. వక్ఫ్‌బోర్డును అడ్డం పెట్టుకొని దోపిడీచేస్తున్నారని అన్నారు. చట్టంలో కలెక్టర్‌కు అధికారాలు ఉంటాయని స్పష్టం చేశారు. ఇందులో మహిళల భాగస్వామ్యం కూడా ఉందని భూములు లాక్కుంటారని అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. వక్ఫ్ భూములకు సంబంధించిన డాక్యుమెంట్స్ ఇకపై నాయకుల ఇళ్లలో కాకుండా కంప్యూటర్‌లో ఉంటాయని చెప్పారు. వక్ఫ్‌బోర్డుతో ఎంత మందికి లాభం చేశారో రాహుల్, అసదుద్దీన్ చర్చకు సిద్ధమా అని ప్రశ్నించారు. హైదరాబాద్‌లో 70 శాతం వక్ఫ్ భూములను కాంగ్రెస్, ఒక మతానికి చెందిన నేతలు కబ్జా చేశారని అన్నారు. మసీదులు వేరు, వక్ఫ్ బోర్డు భూములు వేరని చెప్పారు. ఇదిలా ఉంటే వక్ఫ్ బోర్డు చట్టంలో మార్పులు చేయడం దేశవ్యాప్తంగా ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. బీజేపీపై ప్రతిపక్షాలు విమర్శలు కురిపిస్తున్నాయి. పట్టణాలు నగరాల్లోనే కాకుండా వక్ఫ్ బోర్డ్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా గ్రామాల్లోనూ నిరసనలు వ్యక్తం అవుతున్నాయి. ఈ నేపథ్యంలో విమర్శలను తిప్పికొట్టాలని కమలం నేతలు నిర్ణయం తీసుకున్నారు.

## చార్జీలు పెంచే యోచనలో మెట్రో..
# నష్టాలే కారణమంటున్న అధికారులు

మొదటి పేజి తరువాయి

నిత్యం లక్షలాదిమంది మెట్రో రైలులో ప్రయాణిస్తున్నారు. అయితే, ఇకపై మెట్రో ప్రయాణం కూడా భారం కానుందని సమచారం. కరోనా కాలం నుంచి కొనసాగుతున్న నష్టాలను భర్తీ చేసుకోవడానికి హైదరాబాద్ మెట్రో అధికారులు ఛార్జీలు పెంచాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. గత ఆర్థిక సంవత్సరం ముగిసేనాటికి రూ.6,500 కోట్ల నష్టాల్లో ఉన్నట్లు మెట్రో రైల్ నిర్మాణ సంస్థ అయిన ఎల్ అండ్ టీ ఇటీవల ప్రకటించింది. ఛార్జీల పెంపునకు 2022లో అప్పటి బీఆర్ఎస్ సర్కారుకు విజ్ఞప్తి చేయగా.. సానుకూలంగా స్పందించిన సర్కారు ఫేర్ ఫిక్సేషన్ కమిటీ ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని కోరింది. కేంద్ర ప్రభుత్వం మెట్రో రైల్వే ఆపరేషన్ అండ్ మెయింటనెన్స్ యాక్ట్-2002 కింద ఓ కమిటీని ఏర్పాటు చేసింది. ఎల్ అండ్ టీ ప్రతిపాదనలు, ప్రయాణికుల అభ్యంతరాలు పరిశీలించాక ఛార్జీల పెంపునకు కమిటీ ఓకే చెప్పింది. అయితే, అప్పటి పరిస్థితుల దృష్ట్యా ఛార్జీల పెంపునకు నాటి బీఆర్ఎస్ సర్కారు అంగీకరించలేదు. దీంతో ఛార్జీల పెంపు ప్రతిపాదన పక్కన పడింది. రాష్ట్రంలో ప్రభుత్వం మారడం, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో తాజాగా ఈ ప్రతిపాదనను మెట్రో మరోసారి తెరపైకి తీసుకొచ్చింది. భారీ నష్టాలను చవిచూస్తున్నామని, ఛార్జీల పెంపునకు ఆమోదం తెలపాలని ప్రభుత్వాన్ని కోరింది. దీంతో ఛార్జీల పెంపు తప్పేలా లేదని అధికారవర్గాలు వెల్లడించాయి. ఇటీవలే బెంగళూరు మెట్రో కూడా ఛార్జీలు పెంచిన విషయాన్ని అధికారులు గుర్తుచేస్తున్నారు. బెంగళూరు మెట్రో ఏకంగా ఛార్జీలను 44 శాతం పెంచింది. ఈ నేపథ్యంలో హైదరాబాద్ మెట్రో ఏమేరకు పెంచాలని కోరుతుందనే వివరాలు తెలియరాలేదు. ప్రస్తుతం మెట్రో ఛార్జీలు కనిష్ఠంగా రూ.10, గరిష్ఠంగా రూ.60 లుగా ఉన్నాయి.

## టీడీపీ ఎంపీ, కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడుకు ప్రతిష్టాత్మక అవార్డు

మొదటి పేజి తరువాయి

ప్రతి ఏడాది ప్రకటిస్తుంది. ఈసారి భారత్ నుంచి మొత్తం ఏడుగురు ఎంపికయ్యారు.

ఏపీలో మరో 30 నామినేటెడ్ పదవులను ప్రకటించిన కూటమి ప్రభుత్వం..

2014లో కేవలం 26 ఏళ్ల వయసులోనే ఎంపీగా ఎన్నికైన రామ్మోహన్ నాయుడు, 2024లో ప్రధాని నరేంద్ర మోదీ మంత్రివర్గంలో కేబినెట్ హోదాలో బాధ్యతలు చేపట్టారు. ఆయన ఆధ్వర్యంలో పౌర విమానయాన శాఖ విశేషమైన పురోగతిని సాధిస్తోంది. దేశవ్యాప్తంగా విమానాశ్రయ మౌలిక సదుపాయాల అభివృద్ధితో పాటు, చిన్న పట్టణాలు, మారుమూల ప్రాంతాలకు వైమానిక సేవలను విస్తరించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. ఇక ఈ గౌరవం తనకు ఎంతో ప్రోత్సాహాన్నిచ్చిందని రామ్మోహన్ నాయుడు అన్నారు. 'భారత యువత ప్రపంచవ్యాప్తంగా కీలక నిర్ణయాలను తీసుకునే స్థానాల్లోకి ఎదుగుతున్న దృష్ట్యా, ఇది గొప్ప గుర్తింపుగా భావిస్తున్నానన్నారు. నిజాయితీతో, నూతన ఆలోచనలతో ప్రజలకు సేవ చేయాలనే నన్ను నిరంతరం గుర్తు చేస్తోందని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడిని టీడీపీ అధినేత, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అభినందించారు. అతి చిన్న వయసులో రాజకీయాల్లోకి వచ్చి, ప్రజాసమస్యలపై నిరంతరం పోరాడుతూ ఎదిగారన్నారు. కేబినెట్ మంత్రిగా దేశాన్ని సేవ చేయడం.. ఇప్పుడు ప్రపంచ వేదికపై గ్లోబల్ లీడర్‌గా గుర్తింపు పొందడం ప్రతి తెలుగువాడికీ గర్వకారణం అని పేర్కొన్నారు. ఆయన నాయకత్వ నైపుణ్యం, ప్రజాప్రయోజనాల పట్ల ఉన్న నిబద్ధత యువతకు స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ఈ గౌరవం ఆయనను మరింత ఉత్తేజపరిచేలా చేసి అంతర్జాతీయంగా భారతదేశ ప్రతిష్ఠను పెంపొందించడంలో కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు.

గ్లోబల్ యంగ్ లీడర్‌గా ఎంపికైన మిగతా భారతీయులు ఎవరంటే..?

అనురాగ్ మాలూ - ఓరోఫైల్ వెంచర్స్ వ్యవస్థాపకుడు, పర్వతా రోహకుడు
రితేష్ అగర్వాల్ - ఓయో హోటల్స్ అండ్ హోమ్స్ వ్యవస్థాపకుడు, సీఈవో
నిపున్ మల్హోత్రా - నిప్మాన్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు
అలోక్ మెడికేపుర అనిల్ - నెక్స్ట్ బిగ్ ఇన్నోవేషన్ ల్యాబ్స్ వ్యవస్థాపకుడు
నటరాజన్ శంకర్ - బోస్టన్ కన్సల్టింగ్ గ్రూప్ ఎండీ
మానసి సుబ్రమణ్యం - పెంగ్విన్ రాండమ్ హౌస్ ఇండియా చీఫ్ ఎడిటర్

# ఏపీలో ఎస్సీ వర్గీకరణ ఆర్డినెన్స్ జారీ

మొదటి పేజి తరువాయి



ఆర్డినెన్స్‌కు మంత్రిమండలి ఆమోదం తెలిపింది. ఈ క్రమంలో, ఈరోజు ఏపీ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ ఆర్డినెన్స్ జారీ చేసింది. గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ఆమోదం అనంతరం ఇందుకు సంబంధించిన గెజిట్‌ను న్యాయశాఖ జారీ చేసింది. ఈ మేరకు న్యాయశాఖ కార్యదర్శి ప్రతిభాదేవి ఉత్తర్వులు ఇచ్చారు. ఇక, ఎస్సీ వర్గీకరణ ముసాయిదా ఆర్డినెన్స్ ప్రకారం 59 ఉపకులాలను మూడు గ్రూపులుగా విభజించినట్లు మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి ఇటీవల మీడియాకు తెలిపారు. గ్రూప్-1లోని 12 ఉపకులాలకు 1 శాతం, గ్రూప్-2లోని 18 ఉపకులాలకు 6.5 శాతం, గ్రూప్-3లోని 29 ఉపకులాలకు 7.5 శాతం రిజర్వేషన్లు వర్తింపజేయనున్నట్లు ఆయన వివరించారు. విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్ ఫలాలు అన్ని ఉపకులాలకు సమానంగా అందేలా 200 పాయింట్ల రోస్టర్ విధానాన్ని అమలు చేయనున్నట్లు మంత్రి పేర్కొన్నారు.

**గ్రూప్-1 (1% రిజర్వేషన్)**

ఈ గ్రూపులో రెల్లి కులంతో పాటు మొత్తం 12 ఉపకులాలు ఉన్నాయి. వీటికి కలిపి 1 శాతం రిజర్వేషన్‌ను కేటాయించారు. ఈ గ్రూపులోని ఉపకులాలు: బవురి, చచాటి, చండాల, దండాసి, డొమ, ఘాసి, గొడగలి, మెహతర్, పాకీ, పామిడి, రెల్లి, సాప్రు.

**గ్రూప్-2 (6.5% రిజర్వేషన్**

మాదిగ కులంతో పాటు మొత్తం 18 ఉపకులాలను గ్రూప్-2గా వర్గీకరించారు. ఈ గ్రూపునకు 6.5 శాతం రిజర్వేషన్లు దక్కనున్నాయి. ఈ గ్రూపులోని ఉపకులాలు: అరుంధతీయ, బిందల, చమార్, చంభార్, దక్కల్, ఢోర్, గొదారి, గోసంగి, జగ్గాలి, జంబువులు, కొలుపులవాండ్లు, మాదిగ, మాదిగ దాసు, మాంగ్, మాంగ్ గరోడి, మాతంగి, సమగార, సింధోలు.

**గ్రూప్-3 (7.5% రిజర్వేషన్)**

: మాల కులంతో పాటు అత్యధికంగా 29 ఉపఈ గ్రూకులాలు పులో ఉన్నాయి. గ్రూప్-3కి అత్యధికంగా 7.5 శాతం రిజర్వేషన్లు కేటాయించడం జరిగింది. ఈ గ్రూపులోని ఉపకులాలు: ఆది ద్రవిడ, అనముక్, అరయ మాల, అర్వ మాల, బారికి, బ్యాగర, చలవాది, ఎల్లమలవార్, హోలేయ, హోలేయ దాసరి, మదాసి కురువ, మహర్, మాల, మాల దాసరి, మాల దాసు, మాల హన్నాయి, మాలజంగం, మాల మస్తి, మాల సాలె, మాల సన్యాసి, మన్నే, మండల, సంబన్, యాతల, వల్లువన్, ఆది ఆంధ్ర, మస్తి, మిట్టా అయ్యలవార్, పంచమ.

## వైభవంగా షిరిడీ సాయి ఆలయ వార్షికోత్సవ వేడుకలు





రెంటచింతల, మండల రిపోర్టర్ – శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్): మండలంలోని పాల్వాయి జంక్షన్లో గల షిరిడి సాయి ఆలయ 25వ వార్షికోత్సవ వేడుకలను గురువారం వైభవంగా నిర్వహించారు. సాయి దివ్య పూజా కార్యక్రమాల్లో ముందుగా పుష్పగిరి పీఠాధిపతులు విద్వాన్ సింహభారతి స్వామి వారిచే ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అర్చకులు జిగురు వెంకటలక్ష్మి నరసింహ శర్మ ఆధ్వర్యంలో స్వామివారికి హెూమం, పూర్ణాహుతి, కాకడ హారతి, సంధ్యా హారతి, అభిషేకాలు తదితర ప్రత్యేక పూజలు జరిగాయి. సాయినాధుని కీర్తిస్తూ సాయి భక్తులు సంకీర్తనలు ఆలపించారు. ఆలయ అర్చకులు గోపాల్ పాండేచే భక్తులకు తీర్థప్రసాదాల వితరణ, దాతల సహకారంతో అన్నదానం చేపట్టారు. వార్షికోత్సవం సందర్భంగా ఆలయంలో మంగళ తోరణాలు కట్టి, విద్యుత్ దీప కాంతులతో శోభాయమానంగా అలంకరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, పరిసర గ్రామాల నుంచి సాయి భక్తులు విశేషంగా పాల్గొన్నారు. భక్తుల సాయి సంకీర్తనలు,స్మరణలతో ఆలయ పరిసరాల్లో ఆధ్యాత్మికత వెల్లివిరిసింది.

## హనుమాన్ జంక్షన్, కానుమోలు దేవాదాయ శాఖ ఆలయాల హుండీలా లెక్కింపు



గన్నవరం, నియోజకవర్గం– ఇంచార్జ్ సురేష్ (శుభోదయం న్యూస్):ఏప్రిల్ 17: బాపులపాడు మండలం, హనుమాన్ జంక్షన్ నూజివీడు రోడ్ లోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానములు హుండీలు లెక్కించగా మూడు నెలలకు గాను 1,65, 865. ఆదాయం వచ్చినదని, ఈ లెక్కింపు కార్యక్రమంలో గన్నవరం ఇన్స్పెక్టర్ అనురాధ.గన్నవరం ఈఓ ఎం. శ్రీనివాస్, ధర్మకర్తలు పూర్ణ, కాకాని అరుణ బాబు, అర్చక స్వాములు పాల్గొన్నారుఅదేవిదంగా.బాపులపాడు మండలం కానుమూలు గ్రామంలో ఉన్న శ్రీ సోమేశ్వర స్వామి వారి దేవస్థానములు హుండీలు లెక్కించగా 24 నెలలకు గాను 1,34.559. ఆదాయం వచ్చినది ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ యార్లగడ్డ వాసు తెలియచేసారు.

## ఈనెల 19న ఆత్కూరు స్వర్ణ భారత్ ట్రస్ట్ లో ఉచిత వైద్య శిబిరం

గన్నవరం, నియోజకవర్గం– ఇంచార్జ్ సురేష్ (శుభోదయం న్యూస్) : కృష్ణా జిల్లా ఉంగుటూరు మండలం ఆత్కూరు స్వర్ణ భారత్ ట్రస్ట్ లో ఈనెల 19న ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ట్రస్ట్ డైరెక్టర్ ఈ పరదేశి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. స్వర్ణ భారత్ ట్రస్ట్ లోని కామినేని ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శనివారం ఉదయం 9 గం నుండి సాయంత్రం 3 గం వరకు ఉచిత వైద్య శిబిరం జరుగుతుందన్నారు. ఈ శిబిరం లో గుండె, ఎముకలు,కీళ్లు,సాధారణ జబ్బులతో పాటు కంటి మరియు పంటి పరీక్షలు నిర్వహించి సలహాలు ఇవ్వబడును. బి. పి, షుగర్, ఈ సి జీ , కంటి చూపు పరీక్షలు ఉచితంగా చేయబడును. ఈ శిబిరానికి వచ్చే వారికి మధ్యాహ్నం ఉచిత భోజన వసతి ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. పూర్తి వివరాలకు వివరములకు సెల్ :8500944844 కు ఫోన్ ఫోన్ చేసి తెలుసుకోవాలని కోరారు.

## ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్..... ఒలంపియాడ్ సెకండ్ లెవెల్ లో జాతీయస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన శ్రీచైతన్య విద్యార్థులు




గన్నవరం, నియోజకవర్గం– ఇంచార్జ్ సురేష్ (శుభోదయం న్యూస్) ఏప్రిల్ 17: హనుమాన్ జంక్షన్ శ్రీ చైతన్య పాఠశాలలోని విద్యార్థులు ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలంపియాడ్ సెకండ్ లెవెల్ లో జాతీయస్థాయిలో ఉత్తమ ప్రతిభను కనబరిచారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.రాజేష్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పాఠశాలలోని విద్యార్థులలో 325 మంది విద్యార్థులు వారి ప్రతిభను కనబరిచి బహుమతులను కైవసం చేసుకున్నారని తెలియజేసారు. వీరిలో ఇద్దరు విద్యార్థులు మొదటి బహుమతిని, ఇద్దరు విద్యార్థులు ద్వితీయ బహుమతిని, ముగ్గురు విద్యార్థులు తృతీయ బహుమతిని, ముగ్గురు విద్యార్థులు నాలుగవ బహుమతిని, మరో ముగ్గురు విద్యార్థులు 5వ బహుమతిని, 8 మంది విద్యార్థులు ప్రత్యేక బహుమతిని గెలుచుకోగా, 159 మంది విద్యార్థులు కన్సోలేషన్ బహుమతిని,151 మంది విద్యార్థులు గోల్డ్ మెడల్ ని సాధించారని తెలియజేశారు. ఈ సందర్భంగా పెదపాడు మండలం ఎం. ఇ. ఓ నరసింహ మూర్తి గారు విద్యార్థులకు బహుమతులు అందించారు. గెలుపొందిన విద్యార్థులను ఏ జీ ఎం. పార్థసారథి , రీజనల్ ఇంచార్జ్ సి.హెచ్.ఉదయ భాస్కర్ , ఏలూరు జోనల్ అకడమిక్ కో–ఆర్డినేటర్ వెంకటేశ్వరరావు , పాఠశాల ప్రిన్సిపల్ వి. రాజేష్ ,పాఠశాల ఎ. ఓ రమణ, డీన్ మౌలాలి , సి బ్యాచ్ ఇంచార్జ్ మురళి , ప్రైమరీ ఇంచార్జ్ చిన్న రంగ , ఐ ఎన్ టి ఎస్ ఓ ఇంచార్జ్ ఎం. కుమార్ విద్యార్థులను అభినందించి, భవిష్యత్తులో మరిన్ని విజయాలను పొందాలని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

## వెయ్యి రోజుల సంరక్షణపై శ్రద్ధ వహించాలి : ఎంపీపీ



గన్నవరం, నియోజకవర్గం– ఇంచార్జ్ సురేష్ (శుభోదయం న్యూస్) ఏప్రిల్ 17 : వెయ్యి రోజుల సంరక్షణపై గర్భిణీలు,బాలింతలు, తల్లులు తగు శ్రద్ధ వహించాలని ఎంపీపీ వడ్లమూడి సరోజినీ అన్నారు.7వ పోషకాహార పక్షోత్సవంలో భాగంగా ఐసిడిఎస్ గన్నవరం ప్రాజెక్టు ఆధ్వర్యంలో గురువారం ఉంగుటూరు స్త్రీశక్తి భవన్ సమావేశ మందిరంలో గర్భిణీలు, బాలింతలు,తల్లులకు వెయ్యి రోజుల సంరక్షణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీపీ వడ్లమూడి సరోజిని మాట్లాడుతూ గర్భం గర్భస్థ దశ నుండి మొదటి బిడ్డకు 1000 రోజుల సంరక్షణ చాలా ముఖ్యం అన్నారు. తల్లి,బిడ్డ ఆరోగ్యంగా ఉండటం కోసం ప్రభుత్వం నిరంతర పర్యవేక్షణతో పాటు పౌష్టిక ఆహారాన్ని అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఐసిడిఎస్ గన్నవరం ప్రాజెక్టు సిడిపిఓ పి.వెంకటలక్ష్మి మాట్లాడుతూ లబ్ధిదారులు పోషణ్ ట్రాకర్లో వారి పేర్లు తమంతట తామే నమోదు చేసుకోవడం,కమ్యూనిటీ ఆధారిత నిర్వహణ కార్యక్రమం అమలు చేయడం ద్వారా పిల్లల్లో పోషకాహార లోపం నివారించడానికి,పిల్లల్లో ఊబకాయం తగ్గించడానికి, ఆరోగ్యకరమైన జీవనశైలి అలవాటు చేసుకునేలా చేయడం అనే నాలుగు అంశాలపై అందరూ అవగాహన కలిగి ఉండాలన్నారు.ఈ సందర్భంగా గర్భిణీలకు సీమంతం కార్యక్రమాలు చేశారు.పౌష్టికాహారంలో చిరుధాన్యాల యొక్క ప్రాధాన్యతను తెలియజేసేందుకు అంగన్వాడి వర్కర్లు తయారుచేసిన చిరుధాన్యాల వంటకాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దారు జె. విమల కుమారి,ఐసిడిఎస్ సూపర్వైజర్లు బి.పద్మాదేవి, ఎల్.దుర్గాదేవిఈఓపిఆర్డి వి. దిలీప్ కుమార్, ఎంఈఓ– 2 జె. సాంబశివరావు, ఏపిఎం భూపతిరావుం పాల్గొన్నారు.

# ఉపాధి హామీ వేతన బకాయిలు వెంటనే చెల్లించాలి



గన్నవరం, నియోజకవర్గం– ఇంచార్జ్ సురేష్ (శుభోదయం న్యూస్) ఏప్రిల్ 17 : జనవరి నెల నుండి చెల్లించవలసిన వేతన బకాయిలను వెంటనే చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి పవన్ కుమార్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ (ఏపీఓ) కార్యాలయం వద్ద వేతన బకాయిలు చెల్లింపు కోరుతూ మండలంలోని పలు గ్రామాల ఉపాధి హామీ పథకం కార్మికులు సోమవారం వ్యవసాయ కార్మిక సంఘం ఉంగుటూరు మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు ముఖ్యఅతిథిగా హాజరైన ఆ సంఘం జిల్లా కార్యదర్శి పి పవన్ కుమార్ మాట్లాడుతూ బలహీనవర్గాల వారి వలసల నివారణ కోరుతూ, వారి కుటుంబాల్లో కనీస విద్యను అందించాలనే ఉద్దేశంతో పాటు కనీసంగా ప్రభుత్వమే వంద రోజులు ఉపాధి పని గ్యారంటీతో ఈ పథకం 2005లో ప్రారంభించిన విషయం మీకు తెలిసిందే. అలాంటి పని నేడు సగటున 30 రోజులు కూడా దాటడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.జాబ్ కార్డు ఉండి పని కల్పించమని కోరితే కక్ష సాధింపు చర్యగా కార్డులు తొలగిస్తున్నారని,అది ఈ మండలంలో కూడా కొనసాగుతుందని, అన్నారు. పని ఇచ్చిన వారికి నెలల తరబడి వేతనాలు చెల్లించడం లేదని ఇది చట్ట విరుద్ధమని అన్నారు. చట్ట ప్రకారం పని కోరిన 15 రోజులలో పని కల్పించాలని, కల్పించని పక్షంలో 16వ రోజు నుండి పని కల్పించేంతవరకు సగం వేతనం చెల్లించాలని చట్టంలో ఉందన్నారు. అలాగే పని చేసిన 15 రోజులలో వేతనాలు చెల్లించాలని చట్టం చెబుతుంటే నెలల తరబడి వేతనాలు చెల్లింపు జరగడంలేదని అన్నారు. దీని వెనుక పథకాన్ని నిర్వీర్యం చేయాలనే కుట్ర దాగి ఉందని దీనిని మనం గమనించాలని అన్నారు. అందుకే మూడు మాసాలుగా వేతనాలు చెల్లించడం లేదని అన్నారు.వేతనాలు రాకపోవడంతో కుటుంబాలు గడవడం కష్టంగా మారిందని ఆవేదన వ్యక్తం చేసారు. దీనికి తోడు పని ప్రదేశానికి ఐదు నుండి ఆరు కిలోమీటర్ల దూరం ఆటోలో ప్రయాణం చేయాల్సి వస్తుందని,ఈ సందర్భంలో ఆటో కిరాయికి అప్పులు చేసే పరిస్థితి కొనసాగుతుందని అన్నారు. ఈ విధమైన సమస్యల వల్ల మనల్ని పనికి దూరం చేసి పథకాన్ని నీరుగార్చడం కోసం చేసే కుట్ర అని దీనిని అందరూ గమనించడంతో పాటు ఏ పోరాటం ద్వారా అయితే చట్టాన్ని సాధించుకున్నామో అదే పోరాటం ద్వారా చట్టాన్ని, పనిని కాపాడుకోవాలని దానికి అందరూ ఐక్యం కావాలని కోరారు. అనంతరం సమస్యల తో కూడిన వినతి పత్రం ఎపిఓ వినీలాకు అందచేశారు. ఈ సందర్భంగా మండలం లోని సమస్యలను సంఘం మండల కార్యదర్శి వెంకటేశ్వరరావు వివరించే నేపథ్యం లో ఇవన్నీ మీ కెందుకు అని ఎపిఓ చీదరింపు దోరణి తో మాట్లాడిన వైనం వచ్చిన వారు ఆవేశంతో మాట్లాడే పరిస్థితులను ఏపీఓ తీసుకు వచ్చారు. మండలంలోని ఇందుపల్లి గ్రామంలో 250 మంది జాబ్ కార్డులు తొలగించారని, కొయ్యగోరపాడులో ఇంకా పదిమందికి కార్డులు తిరిగి ఇవ్వాలని, ఏ కారణంతో కార్డులు తొలగిస్తున్నారు ఏమిటనేది అర్థం కావడం లేదని ఇదేమనే ప్రశ్నిస్తే మాకు సంబంధం లేదు ఫీల్డ్ అసిస్టెంట్ తొలగిస్తున్నారని మీరు అనడం (ఎపిఓ) సరైన సమాధానం కాదు వెంకటేశ్వరరావు అన్నారు. మండలంలోని పొనుకుమాడు గ్రామానికి చెందిన ముడిదాని లక్ష్మణరావు కార్డు మార్చి 26వ తేదీన తొలగించారని, ఇది ఎవరు తొలగించారు అని అడగగా ఫీల్డ్ అసిస్టెంట్ తొలగించాడని అన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్ ఎలా తొలగించారు.ఆయన పనిలో నుంచి తీసేసారు కదా అంటే, ఆయన తొలగించాడు అని నువ్వు కాగితం రాసిస్తే తిరిగి నీకు కార్డు ఇస్తామని తెల్ల కాగితం లక్ష్మణరావు చేతిలో పెట్టడం ఏమిటి అని కౌలు రైతు సంఘం రాష్ట్ర నాయకులు లక్ష్మణస్వామి గట్టిగా నిలదీయడంతో విచారణ జరిపిన తర్వాత చెపుతామని అన్నారు. మండలంలో ఉపాధి హామీ పరిస్థితి ఈ విధంగా కొనసాగుతుందని కక్ష సాధింపు చర్యలు విపరీతంగా కొనసాగుతున్నాయని లక్ష్మణస్వామి ఆగ్రహం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమం లో సంఘం నాయకులు పిల్లి రాజారావు, సలీం, వివిధ గ్రామాల నుండి వచ్చిన కూలీలు పాల్గొన్నారు. నేను పని చూపించాలని కోరుతూ సంతకం పెట్టిన కాగితం ఇవ్వటం కారణంగానే నా మీద కక్ష గట్టి నా జాబ్ కార్డు తొలగించారని ముడిదాని లక్ష్మణరావు ఆవేదన వ్యక్తం చేశారు.నాకు తక్షణమే జాబ్ కార్డు ఇప్పించాలని తద్వారా నా కుటుంబానికి ఉపాధి జరుగుతుందని అన్నారు.

దీనికి సమాధానంగా ఏపీఓ టి. వినీల మాట్లాడుతూ ఉన్నతాధికారులకి పంపిస్తానని త్వరలోనే కార్డ్ ఇప్పిస్తానని అన్నారు.

## ఎస్సీ ఉప వర్గీకరణకు క్యాబినెట్ ఆమోదం తెలపడం హర్షణీయం - టీడీపీ నాయకులు



గన్నవరం, నియోజకవర్గం– ఇంచార్జ్ సురేష్ (శుభోదయం న్యూస్): గన్నవరం నియోజవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు కూటమీ ప్రభుత్వాన్ని అభినందిస్తూ ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గండేపూడి నితీష్ కుమార్ మాట్లాడుతూ గౌరవ ప్రధాని మంత్రి నరేంద్ర మోడి గారు, గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు వర్గీకరణ విషయంలో మాదిగలకు అందించిన మద్ధతును మాదిగలు ఎన్నటికీ మర్చిపోరని తెలిపారు.అదే విధంగా దశాబ్దాల కాలం మాదిగల తీరని కోరిక గా ఉన్న వర్గీకరణకు చట్టబద్ధత కల్పిస్తూన్న తీర్మానంకి సహకరించి కృష్ణ మాదిగ పోరాటాలను అసెంబ్లీ సాక్షిగా ప్రజలకు తెలియజేసి మాదిగల వెనుకబాటుకు గురయ్యారని వారికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా నిలుస్తూ అని తెలియజేసి వర్గీకరణకు సహకరించిన ప్రధాని మోదీ గారు, ముఖ్య మంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు గారు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారికి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.అదే విధంగా ఉంగుటూరు గ్రామ కాటూరి వరప్రసాద్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ చట్టం అమలుకు మాతో పాటు కలిసి సహాయం చేసిన అన్నివర్గాల ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు.ఎస్సీ వర్గీకరణ ఏ కులానికి వ్యతిరేకం కాదన్నారు.ఎస్సీ వర్గీకరణ కోసం ప్రాణాలు అర్పించిన అమరుల జాతి శిరస్సు వంచి పాదాభివందనం చేస్తుంది అని తెలిపారు.ఎస్సీ ఉప వర్గీకరణకు క్యాబినెట్ ఆమోదం తెలపడం హర్షనీయం త్వరలో విడుదల చేయనున్న డిఎస్సి నోటిఫికేషన్ తోనే విద్య ఉద్యోగాల్లో రిజర్వేషన్లు సమానంగా అందేలాగా కూటమి ప్రభుత్వం చర్యలను తీసుకోవడం హర్షణీయంగా భావిస్తున్నాం.అదేవిధంగా బొమ్మలూరూ గ్రామ సర్పంచ్ కాటూరు విజయభాస్కర్ మాట్లాడుతూ ఎస్సీ ఉపకలాల్లో సమన్యాయం కోసం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు మేరకు వర్గీకరణ చేసిన ఘనత కూటమి ప్రభుత్వాన్నిదని అన్నారు. కూటమి ప్రభుత్వం 2026 జనగణన తర్వాత వర్గీకరణను జిల్లాని వారుగా అమలు చేస్తామని కూటమి ప్రభుత్వం తెలపడం హర్షినియంగా భావిస్తున్నాం. 30 %ఎతీజూం% ఏళ్ల పోరాటాన్ని గుర్తించి ప్రధాని నరేంద్ర మోడీ గారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు గారు ఉప ముఖ్యమంత్రి వర్యులు కొణిదల పవన్ కళ్యాణ్ గారు ఐటీ శాఖ మాత్యులు నారా లోకేష్ గారికి మా జాతి యావత్ మీకు రుణపడి ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బోకినాల సాంబశివరావు నిమ్మకూరు మహేష్ , తిరివిది నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిమాపక సిబ్బంది వారిచే ప్రత్యేక కార్యక్రమం




దోర్నాల మండల రిపోర్టర్ ఆవులయ్య( శుభోదయం న్యూస్) : ప్రకాశం జిల్లా దోర్నాల మండలం తేది 17-04-2025 గురువారం రోజున పెద్ద దోర్నాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు అగ్నిమాపక సిబ్బంది వారిచే ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడింది. అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా ఫైర్ సిబ్బంది వాళ్లు పాఠశాల విద్యార్థులకు అగ్ని నియంత్రణ పట్ల అవగాహన కలిగించారు. ఫైర్ ఏర్పడే విధానము ఫైర్ ఏర్పడడానికి కారణాలు అవాంచితంగా ఫైర్ ఏర్పడితే పాటించవలసిన జాగ్రత్తలు మరియు అవాంచిత మంటలను నివారించడానికి తీసుకోవాల్సిన చర్యల గురించి అవగాహన కల్పించారు. ఘన పదార్థాలు అయినా సోడియం పొటాషియం వంటివి మండినప్పుడు ఏర్పడే మంటలు, ద్రవ ఇంధనాలు అయిన పెట్రోలు డీజిల్ వంటివి మండినప్పుడు ఏర్పడే మంటలు, వాయు ఇంధనాలు అయిన గ్యాస్ వంటివి మండినప్పుడు ఏర్పడే మంటలను ఏ విధంగా అదుపు చేయాలో ప్రత్యేకంగా ఆ మంటలను ఏర్పరిచి నివారించే విధానాన్ని చూపించి అవగాహన కలిగించారు. మంటలు వచ్చినప్పుడు ఫైర్ సిబ్బంది వారు నీళ్లు ఎలా చల్లుతారు అనేదాన్ని డెమో ద్వారా చూపించారు అన్ని రకాల మంటలను ఆర్పడానికి నీటిని ఉపయోగించరు. ఆయిల్ ఫైర్స్ జరిగినప్పుడు కార్బన్ డయాక్సైడ్ గ్యాస్ ను ఉపయోగిస్తారు కొన్ని సందర్భాల్లో ప్రత్యేక కెమికల్ ద్వారా ఫోము ను ప్రయోగిస్తారు. వీటన్నిటినీ విద్యార్థులకు కళ్ళకు కట్టినట్లుగా డెమో చూపించారు.కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్ అనసూయ దేవి, స్టేషన్ ఫైర్ ఆఫీసర్ హరిబాబు, లీడింగ్ ఫైర్ మాన్ రంగస్వామి రెడ్డి, లీడింగ్ ఫైర్ మాన్ పాండురంగారావు, డ్రైవర్ ఆపరేటర్ జయప్రకాష్, ఇతర ఫైర్ సిబ్బంది చిన్న కోటేశ్వరరావు, రమేష్, శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, ఆంజనేయులు నాయక్ పాల్గొన్నారు. పాఠశాల సిబ్బంది కిరణ్ కుమార్ కోలా, జి విజయ మాణిక్యం, వి నాగమూర్తి, కే ఆవులయ్య, టి వెంకట శివ, హెచ్ రామా నాయక్, పి రామా నాయక్, వై ఆంజనేయులు, ఓ లక్ష్మీనారాయణ, ఎం మారుతి రెడ్డి తదితరులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## విద్యార్థుల భవిష్యత్తు ప్రభుత్వ పాఠశాల ద్వారానే జరుగుతుందని కార్యక్రమం



దోర్నాల మండలం రిపోర్టర్ ఆవులయ్య ( శుభోదయం న్యూస్ ) ప్రకాశం జిల్లా పెద్ద దోర్నాల మండలంఈ రోజు మండల విద్యా శాఖ అధికారి బి. మస్తాన్ నాయక్ గారి ఆధ్వర్యంలో లో భాగంగా అయినముక్కల నందు 1వ తరగతి లో చేరేటువంటి విద్యార్థుల వివరాలు తీసుకున్నారు తరువాత ప్రధానోపాధ్యాయులకు మరియు అంగన్వాడీ టీచర్ లతో మాట్లాడుతూ 5ఉండి ప్రైవేట్ పాఠశాలకు వెళ్లే విద్యార్థుల వివరాలను తీసుకోని, ఆ విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి వారిని కూడా మన పాఠశాలలో చేర్చుకోవాలి. దీని కోసం అంగనవాడి ఉపాధ్యాయులతో పాటు మీరు కూడా చేయవలసినదిగా కోరడమైనది.అదేవిదంగా ప్రధానోపాధ్యాయులు మీ గ్రామాలలో ప్రైవేట్ పాఠశాలకు విద్యార్థుల వివరాలను సేకరించి వారి తల్లిదండ్రులతో మాట్లాడి వచ్చే విద్యాసంవత్సరం నాకు ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయాలనీ తెలిపారు ఈ కార్యక్రమం లో కాంప్లెక్స్ చైర్మన్ %ూ%. అనసూయ దేవి గారు మాట్లాడుతూ క్లస్టర్ పరిధిలోని పాఠశాలలను సందర్శించి 5సంవత్సరాలనిండిన విద్యార్థుల గృహాలు సందర్శించి కచ్చితంగా ప్రభుత్వపాఠశాల లో ప్రవేశాలు చేపించాలి అని తెలిపారు.. ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు నాగభూషణం అంగన్వాడీ కార్యకర్త లక్ష్మమ్మ లు గౌరవ అధికారుల సలహాలు సూచనలు పాటించి ప్రభుత్వపా

## : ఘనంగా నర్సింగపాలెంలో యేసు క్రీస్తు సువార్త ఉజ్జివ మహా సభలు



గన్నవరం, నియోజకవర్గం– ఇంచార్జ్ సురేష్ (శుభోదయం న్యూస్) ఏప్రిల్ 17: నరసింగపాలెం, ఆగిరిపల్లి మండలంలో 15,16,17 తేదీలలో యేసు క్రీస్తు సువార్త మహా సభలు విజయవంతం గా జరగటం సంఘస్తులకు, సంఘ యూత్ సభ్యులు ఎంతో సంతోషం వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిగా రెవ. పి. సల్మాన్ చిట్టి బాబు పాల్గొన్నారు. ముఖ్య వర్త మానికులు పాస్టర్ చిట్టి బాబు మాట్లాడుతూ యేసు క్రీస్తు జనన, మరణాలు పునరుద్ది అబ్బుతంగా వర్తమానం అందించారు.అనేకుల గురించి ప్రత్యేకంగా సంగస్థుల గురించి, గ్రామస్థులు అబ్బుతంగా బలపడాలని అందరూ కొరకు ప్రత్యేక ప్రార్ధన చేశారు. ఈ సువార్త సభలో మూడు రోజులు గ్రామస్తులకు భోజనాలు ఏర్పాటు చేయడం జరిగింది. అందరూ కూడా సంతోషంగా దేవుని పరిచర్య విజయవంతం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులు పాస్టర్ టి. యాకోబు, పాస్టర్ ధనరాజ్, పాస్టర్ ఎలీషా,పాస్టర్ శ్యామ్ సువార్త గాయకులు వెలమర్తి సౌరి, యూత్ సభ్యులు గోగులమూడి నరేష్, గోగులమూడి సుధీర్, గోగులమూడి సాయి తదితరులు పాల్గొన్నారు.



## అయ్యప్ప స్వామి గుడికి విరాళం

లేపాక్షి మండలం రిపోర్టర్ అమరేష్ (శుభోదయం న్యూస్) : మండల పరిధిలోని కంచిసముద్రం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్ప స్వామి దేవాలయ నిర్మాణనికి తనవంతుగా ?5116 విరాళంగా అందించిన కంచి సముద్రం టీడీపీ యువ నాయకుడు గిడ్డప్పగారి రాజు ఇంతే కాకుండా మరింత సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి కమిటీ సభ్యులు వడ్డీ నాగరాజు, శివ దత్త తదితరులు పాల్గొన్నారు.

## మధ్యానికి బానిసై మృతి చెందిన వంశీ కుటుంబానికి నిత్యవసర సరుకుల పంపిణి బిజేపి జిల్లా కార్యదర్శి చాట్రాతి ప్రసాద్



జీలుగుమిల్లి, (శుభోదయం న్యూస్) : మండలం లోని పాలచర్ల రాజవరం గ్రామంలో ఇటీవల కాకాని వంశీ (22) ఘత కొద్దికాలంగా మద్యానికి బానిసై అనారోగ్యంతో మృతి చెందాడు. మృతి చెందిన వంశీ కుటుంబాన్ని మండల బిజెపి నాయకులు తమ నివాసం వద్ద పరామర్శించారు. అనంతరం ఆ కుటుంబ సభ్యులకు కావలసిన నిత్యవసర సరుకులను అందజేశారు. జిల్లా కార్యదర్శి చాట్రాతి ప్రసాద్ మాట్లాడుతూ యువత మధ్యానికి, జూదానికి, బెట్టింగ్ లకు బానిసలై తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆయన అన్నారు. ఇకనుంచి అయినా యువత మేలుకొని చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని అన్నారు. వంశీకి జరిగిన సంఘటన పైన మేము చింతిస్తున్నామని, ఇటువంటి సంఘటనలు మళ్ళీ పూనరావృతం కాకుండా చేస్తామని చాట్రాతి ప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చాట్రాతి ప్రసాద్, మండల గౌరవ అధ్యక్షులు కొండపల్లి ప్రసాద్, జీలుగుమిల్లి మండల అధ్యక్షులు గుడ్ల రాంబాబు, మండల సెక్రెటరీలు సుబ్బారెడ్డి, ఎన్ లక్ష్మణ్, చంద్రశేఖర్ బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శుభ శుక్రవారం:



(శుభోదయం న్యూస్ ):మానవాళి కోసం యేసు క్రీస్తు సిలువపై చేసిన నిజమైన త్యాగం.."శుభ శుక్రవారం" అనే పేరులో "శుభ" అనే పదాన్ని ఎందుకు ఉపయోగించారో అనేకులు ప్రశ్నించారు. ఎందుకంటే ఈ రోజు మనకు తెలిసిన అతిపెద్ద దుర్మార్గమైన చర్య ు మానవుడైన దేవుడు, యేసు క్రీస్తు శిలువపై చంపబడిన రోజు. అయినా అది శుభమైనదే అని ఎందుకు చెబుతారు?ఒక పురాతన మరియు గొప్ప ఉపదేశకుడు ఇలా సమాధానమిచ్చాడు: "ఆదివారం రాబోతుంది కాబట్టి!" అని. అదే ఈస్టర్ ఆదివారం పునరుత్థానానికి సంకేతం. ఇది శాశ్వతంగా మన ప్రపంచాన్ని మార్చే కొత్త జీవితానికి ఆరంభం! యేసు తాను ఆదుకోవడానికి వచ్చినవారే ఆయనను తిడుతూ తిరస్కరించారు. గత, వర్తమాన, భవిష్యత్తు పాపాలన్నింటినీ తనపై వేసుకుని, క్రీస్తు కన్నా ఎక్కువ బాధను ఎవ్వరూ అనుభవించలేదు. ఆయన మన పాపాలకోసమే చెక్కినాడు, ఆయన గాయాల వల్ల మనకు స్వస్థత. ఆయన త్యాగం కృపతో, క్షమతో నిండి ఉందిబీ ప్రజల ప్రవర్తన దుర్మార్గంగా ఉన్నా, ఆయన ప్రేమ మారలేదు.గెత్సెమని తోటలో అందరూ ఆయనను విడిచిపెట్టి పారిపోయారు (మత్తయి 26:56). కానీ ఆయన తన ధర్మాన్ని వదల్లేదు %- % మన పాపాలకు మూల్యం చెల్లించి, మనల్ని రక్షించడానికి వచ్చిన ఉద్దేశాన్ని నెరవేర్చారు. రోమా పత్రిక 10:13 ప్రకారం, "ప్రభువు యొక్క నామాన్ని పిలిచే ప్రతివాడును రక్షించబడును". కాబట్టే ఈ రోజు "శుభ" శుక్రవారం. ఇది రక్తపాతం మయమైన రోజు అయినా, అదే రక్తమే మనమరియు దేవుని మధ్య సుళువైన మార్గాన్ని తెరిచింది. శాస్త్రం మనకు చెబుతుంది %-% మరణం అంతం కాదు. పునరుత్థానం ఉంటుంది. జీవితం మరల మొదలవుతుంది.ప్రతి ఒక్కరూ మరణాన్ని ఎదుర్కొంటారు. ప్రశ్న ఏమిటంటే: ఆ తరువాత ఏమవుతుంది? కొందరికి అది నరకపు వేరు విడిపోవడం అయితే, మరికొందరికి అది రక్షకునితో పరలోకంలో శాశ్వత జీవితం. కానీ దేవుడు మాత్రం ప్రతి ఒక్కరినీ రక్షించాలనుకుంటున్నాడు (1 తిమోతి 2:4). ఈ రోజుని మనం చిన్నచూపు చూడకూడదు. ఇది ప్రేమ, త్యాగం, విమోచన, మరియు ఆశ యొక్క గుర్తు. ఈ రోజు మనకు శాశ్వతమైన జీవితం బహుమానంగా ఇచ్చింది.రచయిత :డాక్టర్ సాల్మన్ రాజు యార్లగడ్డఎం.ఏ., ఎం.ఫిల్., పీహెచ్.డి., ఏపీ-సెట్, యూజీసీ-నెట్ఆంగ్ల అసిస్టెంట్ ప్రొఫెసర్ఆంగ్ల విభాగంచైతన్య భారతీ సాంకేతిక విజ్ఞాన సంస్థ గండిపేట్, హైదరాబాద్ %- 500075

## సోనియాగాంధీ, రాహుల్ గాంధీపై అక్రమ కేసులకు నిరసనగా.....

## రామగుండం కాంగ్రెస్ పార్టీ నల్ల బ్యాడ్జీలతో నిరసన

### నగర కాంగ్రెస్ అధ్యక్షులు బొంతల రాజేష్ ఆధ్వర్యంలో




రామగుండం మండలం రిపోర్టర్ - తిరుపతి, (శుభోదయం న్యూస్) : టి పిసిసి పిలుపుమేరకు స్థానిక గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో బిజెపి పార్టీ ప్రభుత్వ వైఖరికి నిరసన తెలియజేస్తూ నల్ల బ్యాడ్జీలు ధరించి ఫ్లాకార్డులతో నిరసన తెలియజేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమం నగర కాంగ్రెస్ అధ్యక్షులు బొంతల రాజేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఉద్దేశించి అతిథులు మాట్లాడుతూ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవికుమార్ నగర కాంగ్రెస్ అధ్యక్షులు బొంతల రాజేష్ మరియు పట్టణ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ నేషనల్ హెరాల్డ్ పత్రికా కేసులో ఈడి సోనియా గాంధీ మరియు రాహుల్ గాంధీ చేర్చడం దారుణమని మండిపడ్డారు కేంద్రంలో బిజెపి అధికారం చేపట్టిన నుండి కాంగ్రెస్ పై దాడులు కొనసాగుతున్నాయని అన్నారు బిజెపి నిజ స్వరూపాన్ని ప్రజలు గమనిస్తున్నారని ఇప్పటికైనా బీజేపీ తన వైఖరిని మార్చుకోకపోతే దేశవ్యాప్తంగా నిరసన చేపడుతామని హెచ్చరించారు అన్ని పత్రిక నడిచిన విధంగానే నేషనల్ హెరాల్డ్ పత్రిక నడిచిందని సామాజిక దృక్పథంతో జవహర్లాల్ నెహ్రూ స్థాపించిన కొన్ని ఆర్థిక ఇబ్బందులతోని పత్రిక మూతపడి చాలా సంవత్సరాల అయిందని బిజెపి ప్రభుత్వం నరేంద్ర మోడీ అమిత్ షా సోనియా గాంధీ, మరియు రాహుల్ గాంధీ గార్లపైన కక్ష సాధింపు చర్యలు చేపడుతుందని దీనిని కాంగ్రెస్ పార్టీ పూర్తిగా ఖండిస్తుంది. కాంగ్రెస్ పార్టీ పెద్ద ఎత్తున దేశవ్యాప్తంగా నిరసనలు ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు కాల్వ లింగస్వామి, కొలిపాక సుజాత మల్లయ్య, ముస్తఫా, పాతిపల్లి ఎల్లయ్య, గట్ల రమేష్, పెద్దెల్లి ప్రకాష్ తేజస్విని, దిటి బాలరాజు, జాలి రాజమణి, బాల రాజ్ కుమార్, నాయిని ఓదెలు యాదవ్, బొమ్మక రాజేష్, కొప్పుల శంకర్, యుగంధర్, సింహాచలం, కౌటం సతీష్, నజీముద్దీన్, యూత్ కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ కుడిదల శివ, ఉదయ్ రాజ్, దాసరి విజయ్, ఎండి యాకూబ్, ధూళికట్ట సతీష్, ఫజల్ బేగ్, ఘనముక్కుల తిరుపతి, గుంపుల తిరుపతి, గడ్డం శ్రీనివాస్, అనుమ సత్యనారాయణ, గుమ్మడి రవి, అల్లి శంకర్, మాలెం మధు,కనుకుంట్ల అశోక్, ఆడేపు రవి, మోహిత్ సన్నీ, బోర్లే శ్రీనివాస్, ఆరే శ్రీనివాస్, లావణ్య, మోబిన్, చెప్పరి శ్రీనివాస్, బాబు మియా, దొంతుల కిరణ్, ఎండి గఫూర్, యాకూబ్, పూసాల శ్రీనివాస్, అనిల్, మహమ్మద్,హైమావతి, పద్మ, తమ్మెట సప్న, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## సిబిఐటి కళాశాల, వ్యాయామ

## విద్యా విభాగం ఆధ్వర్యంలో యోగాపై అవగాహన




హైదరాబాద్, శుభోదయం న్యూస్: సిబిఐటి కళాశాల, వ్యాయామ విద్యా విభాగం ఆధ్వర్యంలో ఈరోజు సాయంత్రం " యోగా పై అవగాహన" అనే అంశంపై , మోటివేషనల్ స్పీకర్ ఎంటర్ప్రెన్యూర్ అండ్ ఫౌండర్,



బిఎస్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ శ్రీ బి శ్రీనివాస్ గారు ముఖ్య అతిథిగా పాల్గొని తన సందేశాన్ని విద్యార్థులకు ఉపాధ్యాయులకు అందించారు, యోగాని మీ జీవితంలో ఒక అలవాటుగా చేసుకోవాలి, ప్రతిరోజు యోగా చేయడం వలన ఎన్నో రకములైనటువంటి ఉపయోగాలు పొందుతారని, ముఖ్యంగా ప్రస్తుత జీవనశైలిలో ఒత్తిడిని తగ్గించుకోవడానికి యోగా ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు, ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథిగా యోగా గురువు డాక్టర్ సి వి రావు మరియు యోగా శిక్షకులు శ్రీ వి ఎల్ కృష్ణ ప్రసాద్ గారు, వ్యాయామ విద్య విభాగాధిపతి డాక్టర్ ఆర్ రాజేశ్వరి మాట్లాడుతూ సిబిఐటి కళాశాల అకాడమిక్స్ తో పాటు క్రీడలను కూడా ప్రోత్సహిస్తుందని మరి ముఖ్యంగా అధ్యాపకులకు యోగా తరగతులు నిర్వహించడానికి పర్మిషన్ ఇచ్చినటువంటి కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సివి నరసింహులు గారికి ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమం అనంతరం అతిధులను ఘనంగా సత్కరించారు.

## శ్రీ చైతన్య కార్పొరేట్ పాఠశాలలో

## అడ్మిషన్లు తీసుకుని మోసపోవద్దు

## -ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు



వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్ ):భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ వలిగొండ మండల కమిటీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించగా ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు పాల్గొని మాట్లాడుతూ వలిగొండ శ్రీ చైతన్య కార్పొరేట్ పాఠశాలలో అడ్మిషన్లు తీసుకొని మోసపోవద్దన్నారు, గతంలో హడావుడిగా ఎలాంటి పర్మిషన్ లేకుండా అడ్మిషన్ వర్క్ ప్రారంభించినప్పుడు వందలాది సంఖ్యలో విద్యార్థుల అడ్మిషన్లు తీసుకొని పాఠశాల సీజ్ కావడంతో తల్లిదండ్రులు డబ్బులు నష్టపోయిన పరిస్థితి ఉంది అన్నారు.మళ్లీ గతం లాగానే పూర్తిస్థాయిలో పర్మిషన్ లేకుండా అకాడమిక్ ఇయర్ ముందే అడ్మిషన్ వర్క్ ప్రారంభించడం సరైనది కాదున్నారు,మండల విద్యాధికారి వెంటనే స్పందించి చైతన్య పాఠశాల పైన చర్యలు తీసుకోవాలన్నారు, గ్రామాలలో దిగబడి ప్రచారం చేస్తు పేద మధ్యతరగతి తల్లిదండ్రులని ఆకట్టుకునే ప్రయత్నం చేసి డబ్బులు మరోసారి తన్నుకునేందుకు ప్రయాణిస్తున్నారు ఇలాంటి పూర్తి స్థాయిలో పర్మిషన్ లేని పాఠశాలలో మీ పిల్లలను చేర్చి అడ్మిషన్లు వేసి భవిష్యత్ కరాబ్ చేయొద్దు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు బుగ్గ ఉదయ్,మండల అధ్యక్షులు మైసొల్ల నరేందర్,సాయి వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం సందర్శన

## యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఉప్పల నాగరాజు



సమస్తాన్ నారాయణపురం ఏప్రిల్ 17 (శుభోదయం న్యూస్): నారాయణపురం మండల కేంద్రంలో నారాయణపురం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి సహకారంతో అభయ పౌండేషన్ ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం గత మూడు నెలలుగా శిక్షణ నిర్వహిస్తున్నారు రేపటితో శిక్షణ శిబిరం పూర్తి కానున్నది ఈరోజు శిక్షణ కేంద్రాన్ని సందర్శించిన కాంగ్రెస్ పార్టీ నారాయణపురం మండల యువజన కాంగ్రేస్ ప్రధాన కార్యదర్శి ఉప్పల నాగరాజు 38 మంది మహిళలు శిక్షణ పొందుతున్నారని శనివారం 19-04-2025 రోజున శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్లు, సబ్సిడీ కింద కుట్టు మిషన్లు అభయ ఫౌండేషన్ తరుపున అందిస్తామని అన్నారు శిక్షణ కేంద్రానికి సహకరించినటువంటి ఉప్పల లింగస్వామికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఫౌండేషన్ సభ్యులు ఈ యొక్క కార్యక్రమంలో శికిలామెట్ల శివప్రసాద్, యువజన కాంగ్రెస్ కార్యదర్శి కొండ నవీన్ గౌడ్, బానోతు కిరణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చిన తర్వాతనే

## కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటు అడగాలి

## రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్



గోదావరిఖని టౌన్ రిపోర్టర్- సురేష్,(శుభోదయం న్యూస్) : ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చిన తర్వాతనే కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటు అడుగాలనీ రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ డిమాండ్ చేశారు. గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల్లో అధికారం కోసం సాధ్యంకాని హామిలను ఇచ్చారని ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడం చేతకాని కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థలు వస్తున్న నేపథ్యంలో జై బాపు, జై బీమ్, జై సమ్మిదాన్ అంటూ రాజ్యాంగ పరిరక్షణ అంటూ ప్రజలను మోసం చేయడానికి బయలు దేరారని ఎద్దేవా చేశారు. 60 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీయే ఈ దేశాన్ని పాలించినప్పుడు ఎంతవరకు రాజ్యాంగాన్ని అమలు చేశారని ప్రశ్నించారు. అబద్ధపు పాలన కారణంగానే కాంగ్రెస్ పార్టీ దేశంలో రెండు రాష్ట్రాలకే పరిమితం అయ్యిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను చేస్తున్న మోసాన్ని నిలదీస్తూ బిఆర్ఎస్ పార్టీ కూడా త్వరలో ప్రజల్లోకి వెళ్లి కాంగ్రెస్ పార్టీ మోసాలను ప్రజలకు వివరించనున్నమని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలలో ముఖ్యమైన 4 వేల ఫించన్, మహిళలకు నెలకు 2500 రూపాయలు, డిగ్రీ చదివిన విద్యార్థినులకు స్కూటీలు, కల్యాణలక్ష్మి లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ మీడియా సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు బాదె అంజలి నూతి తిరుపతి నీరటి శ్రీనివాస్, అచ్చే వేణు, సట్టు శ్రీనివాస్ , ముద్దసాని సంధ్యారెడ్డి, చల్లా రవీందర్ రెడ్డి, తిమోతి,మేడి సథయ్య,దాసరి బాలరాజు,ఓరుగంటి శంకర్, శేషగిరి, దొమ్మటి వాసు ఇరుగురాళ్ల శ్రావన్ సట్టు శ్రీనివాస్ కొడి రామకృష్ణ కొలుగూరి సాయి బచ్చాల రాములు ఆవునూరి వెంకటేష్ చిలుముల విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

## చౌటుప్పల్ బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు సుర్కంటి శ్రీధర్ రెడ్డి



చౌటుప్పల్ న్యూస్ ఏప్రిల్ 17 (శుభోదయం న్యూస్: బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని చౌటుప్పల్ బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు సుర్కంటి శ్రీధర్ రెడ్డి పిలుపునిచ్చారు.ఈ నేపథ్యంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావడానికి అడ్డగోలుగా వాగ్దానాలు చేసి నేడు వాటిని తీర్చలేక ప్రజలను మభ్య పెడుతున్నటువంటి విషయాన్ని బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని తెలియజేశారు.ఈ సందర్భంగా ఈనెల 27వ తేదీన వరంగల్లో జరిగే భారీ బహిరంగ సభ కు తెలంగాణ రాష్ట్రం నలుమూలల నుండి బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు,పెద్ద ఎత్తున సమావేశానికి హాజరు కావాలని పిలుపునిచ్చారు.

## : జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం


## వేట కొడవలితో ఇద్దరు కొడుకులను నరికి తాను భవనం

### పై నుండి దూకి ఆత్మహత్య చేసుకున్న తల్లిగాజుల రామారంలో ఘటన



కుత్బుల్లాపూర్, శుభోదయం న్యూస్: కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని గాజులరామారం జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో పరిదిలో దారుణం చోటుచేసుకుంది.ఓ హృదయ విదారక ఘటన ఇది.వేట కొడవలితో ఇద్దరు కొడుకులను నరికి తాను భవనం పై నుండి దూకి ఆత్మహత్య చేసుకుంది. వివరాల్లోకి వెళితే తల్లి పేరు తేజస్విని రెడ్డి.కుటుంబ కలహాలతో మానసికంగా చితికిపోయిన ఓ తల్లి, తన ఇద్దరు చిన్నారులను వేట కొడవలితో నరికి, అనంతరం బిల్డింగ్ పైనుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడింది. ఈ దారుణ ఘటన మృతిచెందిన తల్లి తేజస్విని రెడ్డిగా, ఆమె కుమారులు హర్షిత్ రెడ్డి (11), ఆశిష్ రెడ్డి (9) గా పోలీసులు వెల్లడించారు. తేజస్విని తన చిన్న కొడుకు ఆశిష్‌కు తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు, పోలీసులు రామ్రాజ్ అసుపత్రికి తరలించారు. అయితే మార్గ మధ్యలోనే ఆశిష్ మృతి చెందాడు. అయితే.. హర్షిత్ రెడ్డి ఘటన స్థలంలోనే మృతి చెందాడు. తేజస్విని రెడ్డి, ఈ ఘటనకు ముందు ఆరుపేజీల సూసైడ్ నోట్ రాసి ఉంచింది. సూసైడ్ నోట్ లో ఆమె తన మనోవేదనను, కుటుంబపరమైన





ఒత్తిడులను వివరించినట్లు సమాచారం. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఘటనాస్థలానికి బాలనగర్ డీసీపీ, జీడిమెట్ల సీఐలు చేరుకుని క్లూస్ టీమ్ తో పరిశీలనలు చేపట్టారు. ఈ సంఘటన గాజులరామారంలో తీవ్ర విషాదాన్ని నెలకొల్పింది.ఇద్దరు (మగ) పిల్లలు,అర్షిత్ రెడ్డి(11),ఆశిష్ రెడ్డి (9)ఘటన కు గల కారణాలు తెలియాల్సి ఉంది.పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఘటనాస్థలానికి బాలనగర్ డీసీపీ, జీడిమెట్ల సీఐలు చేరుకుని క్లూస్ టీమ్ తో పరిశీలనలు చేపట్టారు.ప్రాథమికంగా కుటుంబ కలహాలు మరియు ఆమే మానసిక స్థితి బాగోలేకపోవడం అనే అనుమానాలు పలువురు వ్యక్తం చేస్తున్నారు.

## కాంగ్రెస్ పార్టీ అభివృద్ధిని చూడలేకే అక్రమ కేసులు నమోదు

## సుర్కంటి వెంకట్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ జిల్లా నాయకులు



చౌటుప్పల్ న్యూస్ ఏప్రిల్ 17 (శుభోదయం న్యూస్): కాంగ్రెస్ పార్టీ అభివృద్ధిని చూసి ఓర్వలేని మోడీ సర్కార్ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని చౌటుప్పల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుర్కంటి వెంకటరెడ్డి పేర్కొన్నారు. నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ, రాహుల్ గాంధీ ల పేర్లు నమోదు చేయడం పట్ల తను మాట్లాడుతూ ప్రతిపక్షాల మద్దతుతో ప్రభుత్వాన్ని కూడగట్టుకొని వెంటిలేషన్ పై సర్కారును కొనసాగిస్తున్న మోడీ ప్రభుత్వానికి త్వరలోనే తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.కాంగ్రెస్ పార్టీ పై కక్ష సాధింపు చర్యలు ఇలాగే కొనసాగిస్తే చూస్తూ ఊరుకునేది లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

# విద్యుత్ షాక్ తో యువకుడు మృతి



సంస్థాన్ నారాయణపురం ఏప్రిల్ 17 (శుభోదయం న్యూస్): సంస్థాన్ నారాయణపురం మండలం చిమిర్యాల గ్రామానికి చెందిన కొల్లూరి పవన్విద్యుత్ షాక్ తో యువకుడు మృతి చెందిన ఘటన మండలంలో గురువారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని చిమిర్యాల గ్రామానికి చెందిన కొల్లూరి పవన్ ప్లంబర్ పనిచేస్తున్నాడు. పవన్ రోజువారి విధిగా మండలంలోని కొత్తగూడెం గ్రామంలో నూతన ఇంటిలో ప్లంబర్ పనికి వెళ్లగా అనుకోకుండా విద్యుత్ వైర్ తగిలి ప్రమాదానికి గురయ్యాడు గమనించిన చుట్టుపక్కల వారు పవన్ ను చౌటుప్పల్ ప్రభుత్వాసుపత్రికి తరలించగా అప్పటికే కొల్లూరి పవన్ మృతి చెందాడని వైద్యులు తెలిపారు. చేతికొచ్చిన కొడుకు మృతి చెందడంతో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జగన్ తెలిపారు.

## ఆదివాసి బిడ్డ పొదెం వీరన్న పై మాట్లాడే నైతిక హక్కు నీకు లేదు



మంగపేట, మండల రిపోర్టర్ - తులసి (శుభోదయం న్యూస్): ములుగు జిల్లా అభ్యున్నతికి అత్యంత కృషి చేసిన వ్యక్తి సీనియర్ శాసనసభ్యుడిగా పనిచేసిన వీరన్న మా ఆదివాసీ జాతికే ఆదర్శంఆదివాసి ప్రజాసంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ మంగపేట మండల ప్రధాన కార్యదర్శి తాటి నాగరాజుములుగు, భద్రాద్రి కొత్తగూడెం రెండు జిల్లాలలో కాంగ్రెస్ పార్టీని బతికించింది మా ఆదివాసీ గిరిజన నాయకుడు పొదెం వీరన్న అనే విషయాన్ని మరిచిపోయావా ఒక ఆదివాసి బిడ్డ మరణిస్తే కనీసం పరామర్శ కూడా వెళ్లలేని నువ్వు ఒక ఆదివాసీ నాయకుడు మరణం పట్ల సంతాపం వ్యక్తం చేయడానికి వచ్చిన వ్యక్తిపై ఇలాంటి దుష్ప్రచారం చేయడాన్ని తీవ్రంగా కండిస్తున్నాం, నీ విజ్ఞతకే వదిలేస్తున్నాంమండలంలో కాంగ్రెస్ పార్టీ లీడర్లు నాయకులు నీకు కనబడలేదా అని అడిగిన వాడివి ఎంతమంది కాంగ్రెస్ పార్టీ లీడర్లు ఆయనతోపాటు వచ్చారని తెలుసుకోలేక పోయావా అసలు నిన్ను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గా నియమించింది ఎవరు అనేది మర్చిపోయావా సీనియర్ సీనియర్ అని చెప్పుకోవాల్సిన అవసరం వీరన్నకి మీకు లాగా లేదుఆయన కాంగ్రెస్ పార్టీని బతికిచ్చాడు అన్న విషయం రాష్ట్రం మొత్తం తెలుసు గుర్తుంచుకో ఒక పరామర్శకు వెళ్ళినప్పుడు ఇతర పార్టీ నాయకులు కూడా అదే పరామర్శకు వస్తే దాన్ని కూడా విమర్శించే నీకు సంస్కారం ఈ మండల ప్రజలకు అర్థం అయిపోతుంది తన తోపాటు ప్రయాణం చేసిన వారిని వదిలేసే గుణం వున్న స్వార్ధ నాయకులతో మీరు తిరుగుతున్నారు వీరన్న కాదు అది మా జాతి సంస్కారం కాదు భద్రాచలంలో కాంగ్రెస్ పార్టీ ములుగు లో బిఆర్ఎస్ పార్టీ అని మాట్లాడే ముందు నీ స్థాయి ఏంటో నువ్వు ఆలోచించుకో జయరాం రెడ్డి ములుగు జిల్లాలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అని ఎగరేసుకొని తిరిగే నాయకులు ఎవరు, పుట్టిన కాడి నుంచి కాంగ్రెస్ పార్టీలో ఉన్నారనేది మీ ఆత్మ విమర్శ చేసుకోండివందల కోట్ల రూపాయలు డబ్బులు ఆశ చూపిన నీతి గల నిజాయితీ గల నాయకుడు కాబట్టే మా వీరన్న పార్టీ మారలేదు పార్టీ మారిన నాయకుల్ని ఎనకేసుకొని మీలాంటి వాళ్లు తిరగబట్టే కాంగ్రెస్ పార్టీ ఆదివాసీ నాయకులు మరణించిన పరామర్శించలేని ఈ పరిస్థితి ములుగు నియోజకవర్గంలో దాపరించిందికన్నతల్లి లాంటి కాంగ్రెస్ పార్టీకి వెన్నుపోటు పొడిచే రాజకీయం అని మాట్లాడడానికి ఒక ఆదివాసి నాయకుడిని కించపరచడానికి నీకు ఎంత ధైర్యం ఇదే ప్రవర్తన గనక కొనసాగితే మంగపేట మండలంలో నిన్ను నీ కోటరీని తిరగనివ్వం ఖబడ్దార్ చూసుకో ఇలాంటి పిచ్చి మాటలు చిల్లర రాజకీయాలు మా మంగపేట మండలంలో చేస్తే ఊరుకోమ్ సహించబోమని ఇవాళ విరన్న ను అన్నోలు రేపు మా ఆదివాసి బిడ్డ సీతక్కను అనరా అని ఆదివాసి సంఘాలు వాపోయారు, ఆదివాసి నాయకులపై ఇలాంటి చిల్లర రాజకీయాలు మాట్లాడకుండా మానుకోవాలని వెంటనే పొదెం వీరన్న కు క్షమాపణ చెప్పాలని హెచ్చరిస్తూ డిమాండ్ చేస్తున్నాం ఆదివాసి ప్రజా సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ మంగపేట మండలం ప్రధాన కార్యదర్శి తాటి నాగరాజు, అన్నెబోయిన సమ్మయ్య, తోలేం నరసింహారావు, తోలేం సుధాకర్, జబ్బ నరేష్, కొమరం రవి, తదితరులు పాల్గొన్నారు.

శుభోదయం

సంపాదకీయం

# ప్రపంచశాంతికి ట్రంప్ తూట్లు?

**(విశ్లేషణ)**

డొనాల్డ్ ట్రంప్ మళ్లీ అమెరికా అధ్యక్షుడిగా అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రపంచం ఒక అనూహ్యమైన ఉద్రిక్తతలోకి నెట్టబడింది. ఆయన ఆడంబరమైన ప్రకటనలు, దూకుడైన విధాన ప్రతిపాదనలు, సాంప్రదాయేతర దౌత్యపరమైన చర్యలు ప్రపంచవ్యాప్తంగా తీవ్ర స్పందనలను రేకెత్తించాయి. ఇరాన్‌పై, దాని అణుఆయుధ కార్యక్రమం కారణంగా బాంబుల వర్షం కురిపిస్తామని బెదిరించడం నుండి, రష్యాపై భారీ సుంకాలతో హెచ్చరించడం, గ్రీన్‌లాండ్‌ను అమెరికాలో విలీనం చేయాలని ప్రతిపాదించడం,గాజా వంటి సంఘర్షణ ప్రాంతాలను పర్యాటక కేంద్రాలుగా మార్చాలని సూచించడం వరకు- ట్రంప్ రెండవ పదవీకాలం ప్రపంచ స్థిరత్వాన్ని సవాలు చేసే ఉద్విగ్న ప్రకటనలతో ప్రారంభమైంది. ఈ పరిణామాలతో దేశాలు జీర్ణించుకుంటున్న సమయంలో అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ట్రంప్ బెదిరింపులు శత్రుదేశాలకు మాత్రమే పరిమితం కాదు. దీర్ఘకాల స్నేహిత దేశాలు కూడా ఆయన ఆర్థిక ఆగ్రహానికి గురవుతున్నాయి. రష్యాను ఎదుర్కోవడంలో నాటో వ్యూహాత్మక ప్రాముఖ్యత, చైనాకు ప్రతిబంధకంగా భారత్ పాత్రను దృష్టిలో ఉంచుకుంటే ఈ చర్య విశ్లేషకులను ఆశ్చర్యపరిచింది. ఎక్స్‌లోని పోస్టులు ఈ విషయంపై అవిశ్వాసం, ఆందోళనలను ప్రతిబింబిస్తున్నాయి. వినియోగదారులు 'రష్యాతో సరిహద్దు కారణంగా పోలాండ్‌ను లేదా చైనాతో సరిహద్దు కారణంగా భారత్‌ను అమెరికా స్వాధీనం చేసుకుంటుందా? అని ప్రశ్నిస్తున్నారు. ఈ అభిప్రాయాలు ఊహాజనితమైనప్పటికీ ట్రంప్ లావాదేవీ దృక్పథం పట్ల పెరుగుతున్న అసౌకర్యాన్ని సూచిస్తున్నాయి. ట్రంప్ ఎప్పుడు ఏం మాట్లాడతాడో, ఏం చేస్తాడో ఊహకు అందకుండా ఉంది. మంగోలియా గురించి ఇటువంటి చర్చలలో ప్రస్తావన, తక్కువ ప్రాముఖ్యత కలిగినప్పటికీ, ఒకే రకమైన భద్రతా తర్కాన్ని అన్నిటికీ వర్తింపజేయడం అసంగతతను హైలైట్ చేస్తుంది. రష్యా చైనాల మధ్య ఉన్న మంగోలియా తటస్థతను కాపాడుతూ వచ్చింది. అలాగే యుఎస్ జోక్యాన్ని సమర్థించే వ్యూహాత్మక ప్రాముఖ్యత కనపడటం లేదు. అయినప్పటికీ, ట్రంప్ ప్రకటనలు ఇటువంటి ఊహాగానాలకు ఆజ్యం పోస్తున్నాయి. గతం నుండి స్నేహంగా ఉన్న దేశాలతో కూడా విశ్వాసాన్ని క్షీణింపజేస్తూ, ఇతర దేశాలన్నీ ఆయన భౌగోళిక రాజకీయ ఆటలో పపెట్‌గా మారతామని భయపడుతున్నాయి. ఈ బెదిరింపుల తాకిడిలో, ఐక్యరాష్ట్ర సమితి భద్రతా మండలి తన శక్తిని కోల్పోయి, నిశ్శబ్దంగా ఉంది. దానికి ఉన్న ఆర్థిక వనరులను ట్రంప్ కట్ చేశారు. డిసెంబర్ 5, 2024న అట్లాంటిక్ కౌన్సిల్ హెచ్చరించిన ప్రకారం, ట్రంప్ చర్యలు అమెరికా ప్రపంచ నాయకత్వం నుండి వైదొలగడాన్ని సూచించవచ్చు. ఈ ఆందోళన 2025 లో ఆయన విధానాలు వెల్లడవుతున్న కొద్దీ మరింత తీవ్రమైంది. రష్యా, చైనా వీటో అధికారం కలిగిన శాశ్వత సభ్యదేశాలు, ట్రంప్ చర్యలు పాశ్చాత్య ఐక్యతను విచ్ఛిన్నం చేస్తున్నప్పుడు ఆయనను ఖండించడానికి అవి తమ శక్తిని చూపించలేని దీనస్థితికి అవి చేరుకున్నాయి. ఉక్రెయిన్‌కు యుఎస్ సహాయాన్ని నిలిపివేయడాన్ని 'శాంతి వైపు ఒక అడుగు'గా మార్చి 4న 'ది గార్డియన్' లో ప్రశంసించింది. ట్రంప్ నాయకత్వంలో యుఎస్, మరొక వీటో శక్తికలిగిన సభ్యదేశం, స్వీయ-నియంత్రణ చేసుకునే అవకాశం లేదు. ఫ్రాన్స్, యుకెలను నాటోలో అమెరికా సైనిక సహాయంపై ఆధారపడే ఏకైక శాశ్వత సభ్య దేశాలుగా వదిలివేసింది. ఈ స్తబ్దత విమర్శలను రేకెత్తించింది. మార్చి 2న 'ది కన్వర్సేషన్' పేర్కొన్న ప్రకారం, ట్రంప్ ప్రవర్తన ఐక్యరాజ్య సమితి సెక్యూరిటీ కౌన్సిల్ విశ్వసనీయతను అమెరికా క్షీణింపజేస్తోంది. చైనా, భారత్, రష్యా, కెనడా, యూరోపియన్ దేశాలు, ఇరాన్, లెబనాన్, ఉత్తర కొరియా వంటి దేశాలు అమెరికాను ఒంటరిగా చేసి హాని చేయగలవా అనే ప్రశ్న ఆకర్షణీయమైనది? సంక్లిష్టమైనది కూడా! ఈ దేశాలు సమష్టిగా గణనీయమైన ఆర్థిక, సైనిక, దౌత్యపరమైన శక్తిని కలిగి ఉన్నాయి. డిసెంబర్ 5, 2024 ఫైనాన్షియల్ టైమ్స్ ఇంటర్వ్యూలో నాటో సెక్రటరీ జనరల్ మార్క్ రుట్టే పేర్కొన్నట్టు చైనా రష్యా మధ్య పెరుగుతున్న స్నేహ, సమన్వయం, ఇరాన్, ఉత్తర కొరియాతో బలపడి ఒక శక్తివంతమైన బ్లాక్‌ను ఏర్పర్చే అవకాశం ఉంది. చైనాతో ఉద్రిక్తతలు ఉన్నప్పటికీ భారత్ సంప్రదాయేతర సంఘీభావ చరిత్రను కలిగి ఉంది. సుంకాల ఒత్తిడితో యుఎస్ నుండి దూరమవవచ్చు. ట్రంప్ బెదిరింపులతో కలవరపడిన నాటో దేశాలు, మార్చి 4న ది గార్డియన్ ప్రకారం, ఇయు కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లేయెన్ ఎ 800 బిలియన్ రక్షణ బడ్జెట్‌ను ప్రతిపాదించడంతో స్వాతంత్ర్యం వైపు అడుగులు వేస్తున్నాయి. అయినప్పటికీ, ఐక్యత సాధ్యం కావడం కష్టంగా ఉంది. మార్చి 3న 'టైమ్' సూచించిన ప్రకారం, యుఎస్‌తో సన్నిహిత పొరుగు, ఆర్థిక భాగస్వామిగా ఉన్న కెనడా వ్యాపార స్థిరత్వాన్ని ప్రాధాన్యతగా చేసుకుని వ్యతిరేకతకు నాయకత్వం వహించే అవకాశం లేదు. లెబనాన్, అంతర్గత సంఘర్షణలలో చిక్కుకుని, అమెరికాను సమర్థవంతంగా సవాలు చేసే సామర్థ్యం లేకుండా ఉంది. ఉత్తర కొరియా ఒంటరితనం దాని ప్రభావాన్ని రెచ్చగొట్టడం వరకే పరిమితం చేస్తుంది. ఎక్స్‌లో ట్రెండింగ్ పోస్టులు ఈ విచ్ఛిన్నతను గురించి విచారం వ్యక్తం చేస్తున్నాయి. ఒక వినియోగదారు 'అమెరికాను ఓడించడానికి వారు ఏమీ చేయలేరా?' అని ప్రశ్నించారు. వాస్తవం ఏమిటంటే యుఎస్ డాలర్, మార్కెట్‌లపై ఆర్థికంగా ఆధారపడటం అమెరికాను ఒంటరిగా చేయడం కోసం ఏకీకృత ప్రయత్నాన్ని సంక్లిష్టం చేస్తుంది. ఫిబ్రవరి 21న ఫోర్బ్ విశ్లేషణ ప్రకారం, ట్రంప్ సుంకాలు అంతరాయం కలిగించినప్పటికీ ఈ ఆధారపడటాన్ని ఆయన ప్రయోజనం కోసం ఉపయోగించుకుంటున్నాయి. ట్రంప్ వ్యూహం, భయం, ఆర్థిక ఒత్తిడి ద్వారా ప్రపంచాన్ని తన ఇష్టానికి లొంగమని ఒత్తిడి చేయగలదనే నమ్మకంతో అమెరికా ఉంది. ఇరాన్‌పై బాంబు దాడులు, రష్యాపై సుంకాలు, స్నేహిత దేశాలను బెదిరించడం వంటివి అమెరికా లాభం ఇతరులకు నష్టంగా ఉండాలనే శూన్య -సమీకరణ దృక్పథాన్ని ప్రతిబింబిస్తున్నాయి. అయితే ఈ విధానం విఫలమయ్యే ప్రమాదం కూడా ఉంది. ఫిబ్రవరి 28న రెస్పాన్సిబుల్ స్టేట్ క్రాఫ్ట్ ఉక్రెయిన్, యూరప్‌ను దూరం చేయడం రష్యాకు వ్యతిరేకంగా యుఎస్ స్థానాన్ని బలహీనపరుస్తుందని హెచ్చరించింది.అదే సమయంలో మార్చి 1న న్యూస్‌వీక్ మాజీ యుఎస్ రాయబారి జాన్ బోల్టన్ ట్రంప్ పుతిన్‌తో సమన్వయాన్ని 'సిగ్గుచేటు' గా విమర్శించారు. మార్చి 3న వాషింగ్టన్ పోస్ట్ సుంకాల ఆర్థిక పరిణామాలను హైలైట్ చేసింది. యుఎస్ ఆర్థిక మాంద్యం గురించి భయాలను సూచిస్తూ మార్చి 9 'టైమ్' ఇంటర్వ్యూలో ట్రంప్ ఈ బలహీనతను తోసిపుచ్చినప్పటికీ, అది ఆయన ప్రభావాన్ని దెబ్బతీసే అవకాశం ఉంది. అంతేకాక, జెలెన్‌స్కీని 'సర్వాధికారి' అని పిలవడం (ఫోర్బ్ ఫిబ్రవరి 21) లేదా యూరోపియన్ నాయకులను అవమానించడం వంటి ట్రంప్ విధానాలు అమెరికా ఎప్పటినుంచో ఆధారపడిన సాఫ్ట్ పవర్‌ను క్షీణింపజేస్తాయి. మార్చి 2న ది కన్వర్సేషన్ హెచ్చరించిన ప్రకారం, ఇది జపాన్, దక్షిణ కొరియా వంటి స్నేహిత దేశాలకు యుఎస్ హామీలు నమ్మదగినవి కావని సంకేతాన్ని ఇస్తున్నది. ఆసియాలో అణు వ్యాప్తిని ప్రేరేపించే అవకాశం ఉంది. అమెరికాను నమ్మకమైన భాగస్వామిగా కాకుండా లావాదేవీ దౌర్జన్యకర్తగా దేశాలు గ్రహిస్తే అవి రష్యా-, చైనా ఆకాంక్షను బలోపేతం చేస్తూ ప్రత్యామ్నాయ సమన్వయాలను వెతకవచ్చు. నిశ్శబ్దంగా ఉండడం ఒక ఎంపిక కాదు. అమెరికాతో సైనిక ఘర్షణ అసంభవమైనది, అవాంఛనీయమైనప్పటికీ, దేశాలు ట్రంప్ బెదిరింపులను సమన్వయ దౌత్యం, ఆర్థిక ప్రతిచర్యల ద్వారా ఎదుర్కోవాలి. ఫిబ్రవరి 28న న్యూస్‌వీక్ నివేదించిన ప్రకారం, ఓవల్ ఆఫీస్ వివాదం తర్వాత యూరోపియన్ నాయకులు జెలెన్‌స్కీకి వెంటనే మద్దతు ప్రకటించడం ఒక ఆదర్శంగా నిలుస్తుంది. పోలాండ్ డొనాల్డ్ ట్రంప్, జర్మనీ ఫ్రెడరిక్ మెర్జ్ ఉక్రెయిన్‌తో ఐక్యతను ప్రతిజ్ఞ చేశారు. ట్రంప్ ఒత్తిడిని ధిక్కరించే సంకల్పాన్ని సూచించారు. సుంకాల బెదిరింపులను ఎదుర్కొంటున్న భారత్, మార్చి 7న బిబిసి న్యూస్ ఊహించిన ప్రకారం, యుకె, యుఎస్ సుంకాల చర్చల మధ్య తన సొంత లెవీలతో ప్రతీకారం తీర్చుకోవచ్చు. ఐక్యరాజ్య సమితి, భద్రతా మండలి అడ్డంకుల్లో ఉన్నప్పటికీ యుఎస్ వీటో అధికారం వర్తించని జనరల్ అసెంబ్లీ ద్వారా చిన్న దేశాల స్వరాన్ని వినిపించగలదు. కెనడా, ఆస్ట్రేలియా, జపాన్, ఇయు వంటి మధ్యస్థ శక్తుల సమాహారం ఉద్రిక్తతను నివారిస్తూ, సార్వభౌమత్వాన్ని నొక్కిచెప్పే సమతుల్య ప్రతిస్పందనను రూపొందించవచ్చు. దీనికి విరుద్ధంగా, నిశ్శబ్దం ట్రంప్‌ను మరింత ముందుకు తీసుకెళ్లేలా ప్రోత్సహిస్తుంది. ఒక విరామ బిందువు వచ్చేవరకు పరిమితులను పరీక్షిస్తుంది. డొనాల్డ్ ట్రంప్ రెండవ పదవీ కాలం అంతర్జాతీయ సంబంధాల పునాదులను సవాలు చేసే బెదిరింపుల తుఫానును విడుదల చేసింది. టెహ్రాన్ నుండి మాస్కో వరకు, గ్రీన్‌లాండ్ నుండి గాజా వరకు ఆయన మాటలు, చర్యలు యుఎస్ విధానంలో సమూలమైన మార్పును సూచిస్తున్నాయి. -ఇది సమష్టి స్థిరత్వంపై ఏకపక్ష లాభాన్ని ప్రాధాన్యతగా చేస్తుంది. అమెరికా శత్రువులు పెరుగుతూ, స్నేహిత దేశాలు సందిగ్ధంలో ఉండగా, ప్రపంచం విభజనలోనూ అనుసంధానంలోనూ ఉంది. ఈ రెచ్చగొట్టే వ్యక్తిని ఎదుర్కోవడానికి దేశాలు ఐక్యమవుతాయా లేక ఉద్రిక్తత తగ్గుతుందనే ఆశతో ఆయన ఆడంబరాన్ని సహిస్తాయా అనేది అనిశ్చితంగా ఉంది.అయితే ఒక విషయం స్పష్టంగా ఉంది. ప్రమాదాలు భారీగా ఉన్నాయి. ఇప్పటికే క్షీణిస్తున్న ప్రపంచ క్రమం ట్రంప్ ఈ ఆటను మరో నాలుగు సంవత్సరాలు నష్టం లేకుండా తట్టుకోలేదు. ఇప్పుడు సమంజసమైన, దృఢమైన ప్రతిస్పందన అవసరం -ప్రకటనలు వినాశనంగా మారక ముందే చర్యలు చేపట్టడం అవసరం.

# ప్రధాని మోదీ నివాసంలో బీజేపీ అగ్రనేతల కీలక భేటీ.. ప్రధాన చర్చ అదేనా?

ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీ భారతీయ జనతా పార్టీ నూతన రథసారథి ఎవరన్న దానిపై త్వరలో స్పష్టత రానుంది. బీజేపీ సంస్థాగత ఎన్నికల నేపథ్యంలో బుధవారం(ఏప్రిల్ 16) ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నివాసంలో కీలక సమావేశం జరిగింది. ప్రధానమంత్రి నాయకత్వంలో జరిగిన ఈ సమావేశంలో బీజేపీ జాతీయ అధ్యక్షుడి ఎన్నిక గురించి కూడా చర్చ జరిగింది. ఈ సమావేశంలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, బీజేపీ జాతీయ సంస్థాగత కార్యదర్శి బీఎల్ సంతోష్ పాల్గొన్నారు. ఏప్రిల్ 20 తర్వాత ఎప్పుడైనా జాతీయ అధ్యక్షుడి ఎన్నిక ప్రకటన వెలువడే అవకాశం ఉందని విశ్వసనీయ వర్గాల సమాచారం. ప్రధాని మోదీ నివాసంలో జరిగిన సమావేశంలో ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ సహా పలు రాష్ట్రాల బీజేపీ రాష్ట్ర అధ్యక్షుల పేర్లపై కూడా చర్చ జరిగినట్లు సమాచారం. రాబోయే 2 నుంచి 3 రోజుల్లో ఆరు రాష్టాల అధ్యక్షుల పేర్లను ప్రకటించే అవకాశం ఉంది. అంటే, ఏప్రిల్ 19 నాటికి బీజేపీ పలు రాష్ట్ర అధ్యక్షుల పేర్లను ప్రకటించే అవకాశం ఉంది. ఇందులో ముందుగా ఉత్తరాది రాష్ట్రాల నుంచి ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల అధ్యక్షులు ప్రకటన తర్వాత దక్షిణాది నుంచి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, పుదుచ్చేరి రాష్ట్రాల అధ్యక్షులను ప్రకటించే అవకాశం ఉంది. అప్పటికి సగానికి పైగా రాష్ట్రాల అధ్యక్షులు ఎన్నిక పూర్తవుతుంది. ఈ నేపథ్యంలోనే ఏప్రిల్ 20 తర్వాత ఎప్పుడైనా బీజేపీ జాతీయ అధ్యక్షుడి ఎన్నిక ప్రకటన ఉండనుంది.

జాతీయ అధ్యక్షుడి ఎన్నిక.. బీజేపీ వ్యూహాలు

భారతీయ జనతా పార్టీకి నూతన జాతీయ అధ్యక్షుడి ఎన్నిక ముందు కీలక రాష్ట్రాల అధ్యక్షులను ప్రకటించాల్సి ఉంది ఉత్తరప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, పశ్చిమ బెంగాల్ సహా పలు రాష్ట్రాల రాష్ట్ర అధ్యక్షుల పేర్లను ప్రకటించనున్నారు. ఇప్పటికే అనేక రాష్ట్రాలకు అధ్యక్షులు ప్రకటించినప్పటికీ సగానికి పైగా రాష్ట్రాల అధ్యక్ష ఎన్నికలు పూర్తయితే తప్ప జాతీయ అధ్యక్షుడి ఎన్నిక సాధ్యం కాదు. సామాజిక సమీకరణాలు, సీనియారిటీ సమర్థత, ఆర్ఎస్ఎస్ అండదండలు ఉండే నేతకు జాతీయ అధ్యక్షుడు అయ్యే అవకాశాలున్నాయి. నూతన అధ్యక్షుడి ఎంపిక పార్టీ సంస్థాగత నిర్మాణానికి కొత్త దిశను ఇవ్వడంతోపాటు రాబోయే శాసనసభ ఎన్నికల వ్యూహంలో కూడా కీలక పాత్ర పోషిస్తుంది. దక్షిణాదిలో ప్రధానంగా తెలంగాణ, కర్ణాటకలో సొంతంగా పాగా వేయాలని చూస్తున్న అధిష్ఠానం ఆచితూచి అధ్యక్ష ఎంపికపై నిర్ణయం తీసుకోనుంది. రాష్ట్ర నాయకత్వం నుంచి వచ్చిన సలహాలు సూచనలు ,రాజకీయ పరిస్థితులు, సామాజిక సమీకరణాల ఆధారంగా రాష్ట్ర అధ్యక్షులు ఎంపిక ప్రక్రియ రెండు మూడు రోజుల్లో పూర్తిచేయనుంది.

పార్టీలో సమూల మార్పులు..!

నూతన జాతీయ అధ్యక్షుడు ఎన్నిక తర్వాత పార్టీలో సంస్థాగత మార్పులు, ఎన్నికల వ్యూహాలపై పెద్ద ప్రభావం చూపవచ్చు. అధ్యక్షుడి ఎన్నిక జనవరిలో జరగాల్సి ఉండగా ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల కారణంగా వాయిదా పడుతూ వచ్చింది. ఏప్రిల్ సగం గడిచినప్పటికీ ఇంకా ఎన్నిక జరగలేదు. అధ్యక్షుడి ఎంపికలో సంస్థాగత నిర్మాణాన్ని బలోపేతం చేసే నాయకుడికి ప్రాధాన్యత ఇస్తారని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. నూతన అధ్యక్షుడు వచ్చిన తర్వాత 50 శాతం జాతీయ ప్రధాన కార్యదర్శులను తొలగించే అవకాశం ఉందని సమాచారం. దీంతో పాటు, కొత్త అధ్యక్షుడి బృందంలో యువ నాయకులకు ప్రధాన కార్యదర్శులుగా అవకాశం ఇవ్వవచ్చు. అదే సమయంలో, ప్రభుత్వం నుంచి కొంతమంది నాయకులను పార్టీ సంస్థాగత వ్యవహారాల్లోకి తీసుకునే అవకాశం ఉంది.



తెలంగాణ అధ్యక్షుడు ఎవరు..?

తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి కోసం ప్రస్తుతం పలువురు నాయకుల పేర్లు రేసులో ఉన్నాయి. ఈటల రాజేందర్, ధర్మపురి అరవింద్, బండి సంజయ్ కుమార్, రఘునందన్ రావు, రామచంద్రరావు, డీకే అరుణ, మురళీధర్ రావు, పాయల శంకర్, చింతల రామచంద్రా రెడ్డి సహా పలువురి పేర్లు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం జి.కిషన్ రెడ్డి తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా ఉండగా కేంద్ర మంత్రిగా బిజీగా ఉండటం వల్ల రాష్ట్రంలో పార్టీని నడిపించేందుకు కొత్త నాయకుడి అవసరం ఉందని పార్టీ కార్యకర్తలు భావిస్తున్నారు. ఇప్పటికే అధ్యక్షుడి ఎంపికపై బీజేపీ అధిష్ఠానం పరిశీలకులతో అభిప్రాయాలని సేకరించింది. నాయకుల మధ్య అంతర్గత పోటీ, ఫిర్యాదుల వల్ల ఈ ప్రక్రియ ఆలస్యమవుతోంది. అధిష్టానం ఒకరిని అధ్యక్షుడిగా నిర్ణయించి మెజారిటీ జిల్లా అధ్యక్షులు చేత నామినేట్ చేయించి నామినేషన్ ప్రక్రియ పూర్తి చేసి అధికారికంగా అధ్యక్షుడు ప్రకటన పూర్తి చేస్తుంది. అధ్యక్ష పదవి ఎంపిక తెలం గాణలో బీజేపీ బలోపేతానికి, రాబోయే ఎన్నికల వ్యూహానికి కీలకం. అధిష్ఠానం ఈ విషయంలో రెండు మూడు రోజుల్లో స్పష్టతనిచ్చే అవకాశం ఉంది.

ముందంజలో ఈటల రాజేందర్..!

బీసీ సామాజికవర్గం.. తెలంగాణాలో పాపులారిటీ.. సహా రాష్ట్రంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీకి చెక్ పెట్టాలంటే ఈటలరకు అధ్యక్ష బాధ్యతలు ఇవ్వాలని చూస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతం రేసులో ఉన్న నేతలు సైతం ఈటల రాజేందర్‌కు అధ్యక్ష బాధ్యతలు ఇస్తే తమకు అభ్యంతరం లేదని అధిష్టానానికి తెలిపినట్లు సమాచారం. ఇప్పటికే అనేక సందర్భాల్లో పక్క పార్టీల నుంచి వచ్చిన వారిని అధ్యక్షులు చేసిన సందర్భాలు ఉన్నాయి. ఇటీవల తమిననాడు అధ్యక్షుడిగా నైనార్ నాగేంద్రన్‌ను అధ్యక్షుడిగా ప్రకటించారు. పక్కన ఉన్న ఏపీలో పురంధేశ్వరి, కన్నా లక్ష్మీ నారాయణలను అధ్యక్ష పీఠం ఎక్కించిన సందర్భాలున్నాయి. ముఖ్యంగా ప్రస్తుత తెలంగాణ అధ్యక్షుడు కిషన్ రెడ్డి సైతం ఎవరిని అధ్యక్షుడు చేసినా తనకు అభ్యంతరం లేదని చెప్పినట్లు సమాచారం.

ఏపీ బీజేపీ అధ్యక్షుడు ఎవరు..?

ఏపీలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలో ఉంది. కేంద్రంలో మంత్రివర్గంలో స్థానం రాకపోవడంతో ప్రస్తుతం ఉన్న పురంధేశ్వరిని మరోసారి కొనసాగించే అవకాశం ఉంది. పురంధేశ్వరి స్థానంలో అధ్యక్ష బాధ్యతలు చేపట్టేందుకు పలువురు నేతలు రేసులో ఉన్నారు. ఏపీ బీజేపీ ఉపాధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ మాధవ్, ఎమ్మెల్యేలు పార్ధ సారధి, సుజనా చౌదరి ముందు వరుసలో ఉన్నారు. సామాజిక సమీకరణాలు పార్టీ బలోపేతం లక్ష్యంగా ఏపీ బీజేపీ అధ్యక్ష ఎన్నిక ఉండబోతున్నట్లు తెలుస్తోంది.

# మద్యం ధరలు పెంపు, వీటికి మినహాయింపు - కొత్త రేట్లు..!!

మందుబాబులకు మింగుడు పడని నిర్ణయం. భారీగా మద్యం ధరల పెంపుకు రంగం సిద్దమైంది. అధికారికంగా ప్రకటన మిగిలి ఉంది. కొంత కాలంగా మద్యం ధరల పెంపు కోసం ప్రతిపాదనల పైన ప్రభుత్వం నిర్ణయం తీసుకోలేదు. తాజాగా మద్యం విక్రయాల్లో కొత్త మార్పులు చేస్తున్నారు. బ్రాండెడ్ మద్యం కోసం ఆహ్వానించిన టెండర్లకు భారీ స్పందన వచ్చింది. టెట్రా ప్యాకెట్ల ద్వారా మద్యం విక్రయాల పైన ప్రతిపాదనలు వచ్చాయి. ఇక, తాజాగా ధరల పెంపులో కొన్నింటిని మినహాయించాలని నిర్ణయించారు. కొత్త ధరలను ఖరారు చేసారు.

ధరల పెంపు

రాష్ట్రంలో లిక్కర్ ధరలు పెంపుకు రంగం సిద్దమైంది. రెండు నెలల క్రితం రాష్ట్రంలో బీర్ల ధరల ను పెంచారు. ఆ సమయంలోనే లిక్కర్ ధరల పెంపుకు ప్రతిపాదనలు వచ్చాయి. ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకోలేదు. ప్రస్తుతం లిక్కర్ ధరల పెంపుకు ఆమోదం లభించినట్లు సమాచారం. అధికారికంగా ప్రకటన చేయాల్సి ఉంది. కాగా, ఎక్కువ మంది తాగే చీఫ్ లిక్కర్‌ను ఈ ధరలు పెంపు నుంచి పూర్తిగా మినహాయింపు ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో 2023 - 24లో 3.62 కోట్లు కేసుల లిక్కర్ అమ్మకాలు జరగగా, 2024-25లో రెండు శాతం పెరిగినట్లు తెలిపింది. ప్రస్తుతం పెంపులో భాగంగా రూ 500 మించిన ధరల పైన పది శాతం వరకు పెంపుకు నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.

కొత్త లెక్కలు

ఎంఆర్పీ ధరను ఆధారంగా ఈ రేట్లు అమల్లోకి రానున్నాయి. మూడు కేటగిరీల్లో మద్యం ధరల పెంపుకు ప్రతిపాదనలు సమర్పించారు. ఏ విధానం అమలు చేస్తే ఎంత మేర ఖజానాకు ఆదాయం పెరుగుతుందనే లెక్కలు వివరించారు. గత ఆర్దిక సంవత్సరంలో 30 వేల కోట్లకు పైగా మద్యం పైనా ఆదాయం వచ్చింది. ఈ ఏడాది మరో రెండు వేల కోట్ల రూపాయాల వరకు అదనంగా పెంచుకునేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇప్పటికే బీర్ల ధరల పైన తీసుకున్న నిర్ణయం కారణంగా ఒక్కో బీరుపై సగటున రూ.20 నుంచి రూ.30 వరకు పెరిగింది. రాష్ట్ర ప్రభుత్వం బీర్ల ధరల పెంపు నిర్ణయం ఐదేళ్ల తర్వాత జరిగింది. ఇక, మద్యం ధరల విషయంలో పొరుగు రాష్ట్రాల్లో అమలు చేస్తున్న విధానాలు.. అక్కడ రేట్ల అధారంగా అధికారులు




పెంపుదల పైన నివేదిక సమర్పించారు.

భారీగా ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు - శాఖలు, పోస్టులు ఇలా..!!

తాజా ప్రతిపాదనలు

ఇక, టెట్రా ప్యాకెట్ల ద్వారా మద్యం అమ్మకాల పైన ప్రతిపాదనలు సమర్పించారు. కర్ణాటక లో ఈ తరహాలో మద్యం అమ్మకాలు జరుగుతున్నాయని వివరించారు. కొన్ని రాష్ట్రాల్లో ఈ తరహా విధానం అమలు చేయాలని భావించినా.. రాజకీయంగా విమర్శలు రావటంతో అమలు కాలేదు. ఇక, ఈ విధానం ద్వారా తయారీ ఖర్చు కొంత మేర తగ్గి.. వినియోగ దారుడికి మద్యం ధరలు తగ్గుతాయని లెక్కలు వేసారు. ముందుగా మహబూబ్ నగర్ జిల్లాలో ప్రయోగాత్మకంగా అమలు చేసి ఆ తరువాత ఫలితాల ఆధారంగా రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయాలని ప్రతిపాదించారు. ఈ అంశం పైన ఇంకా ప్రభుత్వం ఆమోద ముద్ర వేయలేదు. దీంతో, ఇప్పుడు ధరల విషయంలో ప్రభుత్వం తీసుకునే అధికారిక నిర్ణయం కోసం మందుబాబులు వేచి చూస్తున్నారు.

# ట్రంప్ నెక్స్ట్ టార్గెట్ ఫిక్స్... హైదరాబాద్ కు బ్యాడ్ న్యూస్!

పెరిగేవాడు పెరుగుతూనే ఉంటే.. తరిగేవాడు తరుగుతూనే ఉన్నాడని అంటుంటారు. ఈ సమయంలో నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్నాయని.. పెరిగిన ధరలు పేదలపై పెను ప్రభావం చూపుతున్నాయనే మాటలు నిత్యం వినిపిస్తూనే ఉంటాయి. ఈ సమయంలో చాలా మంది రెగ్యులర్ వాడే డయబటీస్, పెయిన్ కిల్లర్, యాంటీ బయాటిక్స్ మందుల ధరలు పెరగడం పేదలపై పెను ప్రభావం చూపుతుందని అంటున్నారు. / అవును... ఏప్రిల్ 1 నుంచి దేశీయంగా 900 రకాలకు పైగా ఔషదాల ధరలు పెరిగిన సంగతి తెలిసిందే. ఈ విషయాన్ని నేషనల్ ఫార్మాస్యూటికల్ ప్రైసింగ్ అథారిటీ (ఎన్.పీ.పీ.ఏ) ప్రకటించింది. ఈ క్రమంలో... 2023తో పోలిస్తే 2024 క్యాలెండర్ ఇయర్ లో నమోదైన టోకు ద్రవ్యోల్బణం ఆధారంగా మందుల ధరలు గరిష్టంగా 1.74 శాతం వరకూ పెరిగినట్లు ఎన్.పీ.పీ.ఏ. పేర్కొంది. ఈ ప్రభావం పేదలపై భారీగానే ఉన్నట్లు చెబుతున్నారు. ఉదాహరణకు.. సవరించిన ధరల ప్రకారం యాంటీబయ్యాటిక్ అజిత్రోమైసిన్ 250ఎంజీ ఒక్కో టాబ్లెట్ ధర రూ.11.87, 500ఎంజీ ధర రూ.23.97కు పెరిగింది. డైక్లోఫెనాక్ పెయిన్ కిల్లర్ ధర రూ.2.09, డయాబెటిస్ మెడిసిన్ డపాగ్లిఫోజిన్, మెట్ ఫార్మిన్, గ్లిమెపిరైడ్ కలయిక తాజా ధరల ప్రకారం ఒక టాబ్లెట్ ధర రూ.12.74 అవుతుంది. ఇలా ఒక్కో టాబ్లెట్ ధర కనీసం రూ.1 నుంచి రూ.2 కు పెరగడం అనేది నెలలో రూ.1500 - 2000 వరకూ సామాన్యులపై భారం పడుతుందని చెబుతున్నారు. ఇది ఒక్కో టాబ్లెట్ పరంగా చూసినప్పుడు స్వల్ప భారంగా అనిపించినా.. నెల మొత్తంగా చూసినప్పుడు పేదల ప్రియారిటీలను ప్రభావితం చేసే స్థాయిలోనే పెరుగుదల నమోదైనట్లని చెబుతున్నారు.




ప్రధానంగా రెగ్యులర్ గా దీర్ఘకాలికంగా మందులు వాడాల్సినవారు, ఇప్పటికే వాడుతున్నవారిపై ఈ పెరిగిన ధరల ప్రభావం బలంగానే ఉంటుందని అంటున్నారు. ఈ విషయమలో డాక్టర్ ఆఫ్ ఫార్మసీ అసోసియేషన్, ప్రభుత్వం.. పునరాలోచన చేసే అవకాశాలు, సబ్సిడీ ఆలోచనలు చేసే అవకాశంపై ఆసక్తి నెలకొంది. వాస్తవానికి ఆరోగ్యమే మహాభాగ్యం అని అంటారు.. ఇప్పుడు మందులు కొనడమే మహాభాగ్యం అనాల్సిన పరిస్థితి అనే మాటలు వినిపిస్తున్నాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. ప్రపంచ దేశాలపై పన్నులతో విరుచుకుపడుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఇప్పటికే పలు రంగాలపై విపరీతంగా టారిఫ్ లు పెంచిన ఆయన.. ఇప్పుడు తాజాగా భారత్ కు మరో షాకిచ్చారు. ఇందులో భాగంగా... భారత్ పై 26 శాతం వరకూ టారిఫ్ విధించారు. దీంతో.. భారత్ నుంచి అమెరికాకు ఎగుమతయ్యే ప్రతీ వస్తువుపైనా ఇప్పటివరకూ ఉన్న టారిఫ్ కు అదనంగా మరో 26% మేర చెల్లించాల్సి ఉంటుందన్నమాట. ఇదే సమయంలో.. ఫార్మాసూటికల్స్ రంగంపై టారిఫ్ విధించనున్నట్లు ట్రంప్ ప్రకటించారు. అమెరికా సొంతంగా డ్రగ్స్, ఇతర మందులు తయారు చేయట్లేదనే విషయాన్ని గుర్తు చేశారు. వాస్తవానికి ఫార్మాసూటికల్స్ రంగంలో అమెరికాకు అధికంగా ఎగుమతులు చేస్తోంది భారత్! ఇందులో భాగంగా... మహారాష్ట్ర, గుజరాత్ లతో పాటు తెలంగాణ రాష్ట్రం నుంచి పెద్ద ఎత్తున ఔషదాలు అగ్రరాజ్యానికి ఎగుమతి అవుతున్నాయి. ఈ విషయంలో హైదరాబాద్ ఫార్మా హబ్ గా ఉంటోంది. ఈ నేపథ్యంలో ట్రంప్ కొత్త టారిఫ్ లు ఏ మేరకు, ఎలాంటి షాక్ ఇవ్వబోతున్నాయనేది ఆసక్తిగా మారింది.

## తదుపరి విచారణ వరకు వక్ఫ్‌లను డీ నోటిఫై చేయకూడదు



న్యూఢిల్లీ : వక్ఫ్ సవరణ చట్టంపై తదుపరి విచారణ వరకు వక్ఫ్‌లను డీ నోటిఫై చేయరాదని, వాటి స్థితిని మార్చకూడదని సుప్రీంకోర్టు ఆదేశించింది. వక్ఫ్ సవరణ చట్టం రాజ్యాంగ చెల్లుబాటును సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌లపై గురువారం కూడా విచారణ కొనసాగింది. వినియోగదారు ద్వారా వక్ఫ్‌లతో సహా ఇప్పటికే నమోదు చేయబడిన లేదా నోటిఫికేషన్ ద్వారా ప్రకటించబడిన వక్ఫ్ ఆస్తులను డీనోటిఫై చేయరాదని లేదా వాటి స్థితిని మార్చరాదని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం ఆదేశించింది. ఈ అంశంపై కొత్త పిటిషన్లను స్వీకరించబోమని తెలిపింది. పిటిషనర్లు నోడల్ న్యాయవాదిని సంప్రదించవచ్చని, ప్రతివాదుల నుండి ఐదుగురు వాదించవచ్చని సూచించింది. తదుపరి విచారణను మే 5కి వాయిదా వేసింది. కొన్ని అంశాలతో ప్రాథమిక సమాధానం ఇవ్వడానికి ఒక వారం సమయం ఇవ్వాలని సొలిసిటర్ జనరల్ తుషార్‌మెహతా సుప్రీంకోర్టును కోరారు. వక్ఫ్ బోర్డులో ముస్లిమేతరుల నియామకానికి సంబంధించిన వక్ఫ్ (సవరణ) చట్టం, 2025లోని సెక్షన్ 9,14 ప్రకారం సెంట్రల్ వక్ఫ్ కౌన్సిల్, రాష్ట్ర వక్ఫ్ బోర్డుల్లో ఎటువంటి నియామకాలు జరగబోవని కేంద్రం ధర్మాసనానికి తెలిపింది. రాజకీయ పార్టీల పిటిషన్లతో సహా 100కి పైగా పిటిషన్లు ధర్మాసనం ఎదుట జాబితా చేయబడిన సంగతి తెలిసిందే.

## ట్రంప్ టారిఫ్‌లతో పెరగనున్న ద్రవ్యోల్బణం



చికాగో : ట్రంప్ ప్రతీకార సుంకాలతో ద్రవ్యోల్బణం పెరగనుందని అమెరికా ఫెడరల్ రిజర్వ్ చీఫ్ జెరోమ్ పావెల్ హెచ్చరించారు. ట్రంప్ పరిపాలనలో విధాన మార్పులు అమెరికా కేంద్ర బ్యాంకును ఊహించని ప్రమాదంలో పడేశాయని అన్నారు. ట్రంప్ టారిఫ్‌లతో ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న వాణిజ్య యుద్ధం దేశీయ పరిశ్రమలపై కూడా పడనుందని అన్నారు. ట్రంప్ టారిఫ్‌లపై బుధవారం ఆయన చికాగోలో ప్రసంగించారు. ఇప్పటివరకు ట్రంప్ ప్రకటించిన టారిఫ్‌ల పెంపుదల స్థాయి ఊహించిన దానికంటే అధికంగా ఉందని, ఈ సమస్య చుట్టూ కొనసాగుతున్న అనిశ్చితి శాశ్వత ఆర్థిక నష్టాన్ని కలిగించవచ్చని పావెల్ హెచ్చరించారు. ఉపాధిని ప్రోత్సహించడం, ద్రవ్యోల్బణాన్ని అదుపులో ఉంచడం ఫెడ్ బాధ్యత. కానీ ట్రంప్ సుంకాలు ఆ రెండింటి లక్ష్యాలను ప్రభావితం చేయనున్నాయని అన్నారు. తాజా సమాచారం ప్రకారం.. అమెరికా ఆర్థిక వ్యవస్థ బాగానే ఉందని, కానీ మందగించే సూచనలు ఉన్నాయని అన్నారు. సుంకాలు కొనసాగుతూ ఉన్నప్పుడు, వాటిలో కొంతభాగాన్ని ప్రజలు చెల్లించాల్సివచ్చినపుడు ద్రవ్యోల్బణం పెరుగుతుందని సూచించారు. అధిక అనిశ్చితి నెలకొనడంతో మార్కెట్లలో అస్థిరతను గుర్తించామని అన్నారు.

## వక్ఫ్ బోర్డును అడ్డం పెట్టుకొని దోచుకుంటున్నారు



తెలంగాణ : హైదరాబాద్ లో బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో వక్ఫ్ చట్టంపై వర్క్ షాప్ నిర్వహించారు. ఈ వర్క్ షాప్ కి బీజేపీ జాతీయ సహ ప్రధాన కార్యదర్శి శివ ప్రకాశ్, జాతీయ కార్యదర్శి అరవింద్ మీనన్, బిజెపి తెలంగాణ అధ్యక్షులు కిషన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. "తెలంగాణలో వక్ఫ్ ఆదాయం ఎక్కడికి పోతుందనే విషయాన్ని అక్బరుద్దీన్ , రేవంత్ రెడ్డి చెప్పాలి? వక్ఫ్ ఆదాయం అసదుద్దీన్ అక్బరుద్దీన్ చెంచాలకు ఉపయోగపడుతుంది.. తప్ప సామాన్యులకు ఉపయోగ పడడం లేదు. వక్ఫ్ ఆదాయం బినామీల ద్వారా జెరుసలెంకి వెళ్తుంది. దేశమంతా వక్ఫ్ బోర్డును అడ్డం పెట్టుకొని దోచుకుంటున్నారు. వక్ఫ్ బోర్డు ఆదాయంపై ఇప్పటి వరకు ఆడిట్ జరగలేదు. వక్ఫ్ బోర్డు దగ్గర ఎంత భూమి ఉందో చెప్పరు? డాక్యు మెంట్ లు వాళ్ళ నాయకుల ఇళ్ళల్లో ఉంటాయి. కొత్త చట్టం వల్ల రెగ్యులర్ గా ఆడిట్ జరుగుతుంది. భూముల వివరాలు మొత్తం డిజిటలైజ్ చేస్తాం. మీకు దమ్ము ధైర్యం ఉంటే అసదుద్దీన్ ఓవైసీ ఎంత మంది పేదలకు న్యాయం చేశారో రాహుల్ గాంధీ, కాంగ్రెస్ నాయకులు చెప్పాలి" అని సవాల్ విసిరారు.

## కులగణన సర్వేపై రాష్ట్ర ప్రభుత్వమే నిర్ణయం తీసుకుంటుంది



కల్బుర్గి (కర్ణాటక) : కర్ణాటకలో కులగణన నివేదికలపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే స్పందించారు. కులగణన నివేదికలో ఏముందో తనకు తెలియదని.. దీనిపై నిర్ణయం తీసుకోవడం రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక హక్కు అని ఖర్గే అన్నారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 'కుల గణనకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వమే నిర్ణయం తీసుకుంటుంది. ప్రతి రాష్ట్రంలోనూ, వారే స్వయంగా నిర్ణయం తీసుకుంటారు. కులగణన నివేదికను నేను చూడలేదు. కేబినెట్‌లో దీనిపై ఏం చర్చించారో నాకు తెలియదు' అని ఖర్గే అన్నారు. కాగా, ఇటీవల కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం కులగణన సర్వే చేపట్టింది. 'సామాజిక ఆర్థిక మరియు ఎడ్యుకేషనల్ సర్వే' అని పేరు పెట్టిన ఈ నివేదికపై చర్చించడానికి ప్రత్యేక కేబినెట్ సమావేశం జరగనుంది. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులు ఖర్గేను అడిగిన ప్రశ్నకు.. కులగణన సర్వేపై రాష్ట్ర ప్రభుత్వమే నిర్ణయం తీసుకుంటుందని బదులిచ్చారు.

## 'జీవీఎంసీ మేయర్ పీఠంపై కూటమి కుట్రలు'

విశాఖపట్నం: జీవీఎంసీ మేయర్‌పై అవిశ్వాసం తీర్మానంపై జరిగే ఓటింగ్‌లో పారదర్శకత పాటించాలని వైఎస్సార్‌సీపీ బృందం కలెక్టర్‌ను కోరింది. కూటమి ప్రలోభాలతో మేయర్ పీఠం దక్కించుకునేందుకు ప్రయత్నం చేస్తోందని వైఎస్సార్‌సీపీ నేతలు అన్నారు. జీవీఎంసీ పరిసరాల్లోకి కార్పొరేటర్లు, ఎక్స్ అఫీషియో తప్ప ఇతరులకు అనుమతి ఇవొద్దని కలెక్టర్‌ను వైఎస్సార్‌సీపీ నేతలు కోరారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ మాట్లాడుతూ.. జీవీఎంసీ మేయర్‌పై అవిశ్వాసం ఇచ్చిన నేపథ్యంలో అనేక అనుమానాలు ఉన్నాయని.. సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. ఓటింగ్ జరిగే సమయంలో మీడియాను అనుమతించాలని కలెక్టర్‌ను కోరాం. ఓటింగ్ రోజు సభ్యులను తప్ప మిగతా వారిని అనుమతించకూడదు. అవిశ్వాసం తీర్మానం వీగిపోడానికి కావాల్సిన బలం మాకు ఉంది" అని ఆయన చెప్పారు."విప్ జారీ చేసేందుకు మా పార్టీ అధ్యక్షుడు నిర్ణయించారు. రేపు మాజీ ఎమ్మెల్యే తైనాల విజయ్‌కుమార్ విప్ జారీ చేస్తారు. విప్ ప్రకారం మా సభ్యులు నడుచుకోవాలి. విప్‌కు వ్యతిరేకంగా వ్యవహారిస్తే వారిపై చర్యలు తీసుకుంటాం" అని గుడివాడ అమర్‌నాథ్ పేర్కొన్నారు.

# హార్వర్డ్ ప్రతిఘటనా స్వరం!



అంతటా ఒక అనిశ్చితి, దాన్ని మించిన సందిగ్ధత అలముకున్నవేళ నిశ్చయంగా, నిర్భయంగా వినబడిన గొంతు ఇప్పుడు అమెరికాలో సర్వత్రా ప్రతిధ్వనిస్తోంది. ఆ గొంతు ప్రపంచంలోనే అత్యుత్తమశ్రేణి విద్యాసంస్థల్లో ఒకటైన హార్వర్డ్ విశ్వవిద్యాలయానిది. ఆ విశ్వవిద్యాలయం ఇంతవరకూ లక్షలాది విద్యార్థులకు పాఠం చెప్పివుండొచ్చు. కానీ తనతో ఏకీభవించనివారిని ససేమిరా సహించని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ వంటి నేతకు పాఠం నేర్పాలని చూస్తే భారీ మూల్యం చెల్లించాల్సివుంటుంది. అది తెలిసి కూడా హార్వర్డ్ దృఢంగా నిలబడటం ఈ కాలంలో అతి పెద్ద వార్త. పాలస్తీనా అనుకూల ఉద్యమకారుల్ని పట్టించి ఇవ్వాలనీ... వైవిధ్యత, సమానత, సమ్మిళిత (డీఈఐ) విధానాల ద్వారా 'అందరికీ అవకాశాలిచ్చే' పేరిట ప్రతిభపై వివక్ష ప్రదర్శిస్తున్న వైఖరి విడనాడాలనీ ట్రంప్ కొంతకాలంగా హెచ్చరిస్తున్నారు. ఒప్పుకోకుంటే నిధులు ఆపేస్తామని హుకుం జారీచేశారు. దేశంలోని 60 ప్రధాన విశ్వవిద్యాలయాల్లో చాలా భాగం ఆయన ఆదేశాలకు తలొంచాయి. కానీ హార్వర్డ్ నిర్భయంగా నిలబడింది. 'మా వ్యవహారాల్లో మీకేం పని'ని ఎదురు ప్రశ్నించింది. వర్త మాన పరిస్థితుల్లో ఈ చర్య చిన్నదేం కాదు. మొన్న జనవరిలో అధికార పగ్గాలు చేపట్టింది మొదలు ట్రంప్ ఇష్టానుసారం వ్యవహరిస్తున్నారు. కోర్టులనే ధిక్కరిస్తున్నారు. అక్రమ వలసదారుగా పొర బడి, ఒక పౌరుడిని ఎల్‌సాల్వెడార్ జైలుకు పంపిన వ్యవహారమే ఇందుకు ఉదాహరణ. పొరబడ్డా మని ఒప్పుకుంటూనే అతన్ని వెనక్కితేలేమని కోర్టులో ప్రభుత్వం మొండికేసింది. ఆరు నూరైనా తేవాల్సిందేనని సుప్రీంకోర్టు ఆదేశించగా మౌనమే జవాబైంది. మర్నాడు అమెరికా సందర్శించిన ఎల్‌సాల్వెడార్ అధ్యక్షుడు 'అతన్ని అప్పగించేది లేద'ంటూ సాక్షాత్తూ వైట్‌హౌస్‌లో ప్రకటించారు. విశ్వవిద్యాలయాలు కళాశాలల కన్నా భిన్నమైనవి. అవి ప్రశ్నించడాన్ని ప్రోత్సహిస్తాయి. కొత్త ఆలోచనల్ని స్వాగతిస్తాయి. భిన్న ధోరణులపై పరిశోధనకు అవకాశమిస్తాయి. అందుకే అవి జ్ఞానకేంద్రాలు. ఎంతమందికి పట్టాలు పంపిణీ చేశామన్నది కాక, ఎటువంటి విశిష్ట వ్యక్తులను సమాజానికి అందించగలిగామన్నది లెక్కిస్తాయి. రెండో ప్రపంచ యుద్ధానంతరం అమెరికా సర్కారు విశ్వ విద్యాలయ పరిశోధనలకూ, సృజనాత్మక ఆవిష్కరణలకూ భారీయెత్తున ఖర్చుచేసింది. ఫలితంగా అపారసంఖ్యలో ఆవిష్కరణలు సాధ్యమయ్యాయి. అనేక కొత్త ఉపకరణాలు అందుబాటులో కొచ్చాయి. చికిత్సకు లొంగని ఎన్నో వ్యాధులు చిత్తగించాయి. ఆయుఃప్రమాణం పెరిగింది. కంప్యూ టర్లు మొదలుకొని రోబోటిక్స్, కృత్రిమ మేధ వరకూ అన్నిటికన్నీ కేవలం ఈ పరిశోధనల పర్యవసానమే. లైబ్రరీలు, లేబొరేటరీలు దాటుకుని పరిశ్రమల్లో పురుడు పోసుకున్న ఉత్పత్తులు ఎన్నెన్నో! వాటివల్ల అసంఖ్యాకంగా ఉపాధి అవకాశాలు ఏర్పడ్డాయి. పర్యవసానంగా ఇదంతా సమాజ ఆధునికతకు తోడ్పడింది. గత నెలలో విడుదలైన ఒక నివేదిక ప్రకారం జాతీయ ఆరోగ్య సంస్థ (ఎన్‌ఐహెచ్) నిరుడు పరిశోధనలకు వ్యయం చేసిన 3,690 కోట్ల డాలర్ల సొమ్ము 9,450 కోట్ల డాలర్ల విలువైన ఆర్థిక కార్యకలాపాలకు తోడ్పడింది. సరుకుల తయారీ, పంపిణీ, వినియోగం, ఇతర అనుబంధ సర్వీసులు ఈ కార్యకలాపాల్లో భాగం. 4,08,000 ఉద్యోగాల కల్పన సాధ్యమైంది. కానీ ట్రంప్ సర్కారు దీన్ని అంగీకరించటం లేదు. అవి ఏం చేయాలో, చేయకూడదో నిర్దేశిస్తున్నారు. సాష్టాంగపడమంటున్నారు. అందుకు సిద్ధపడినా కనికరించటంలేదు. పేరుప్రఖ్యాతులున్న కొలంబియా విశ్వవిద్యాలయ దుఃస్థితే అందుకు ఉదాహరణ. ఆ క్యాంపస్‌లో కొంతకాలం క్రితం జరిగిన పాలస్తీనా అనుకూల ప్రదర్శనల్లో పాల్గొన్న విద్యార్థులను గుర్తించి, వారి అరెస్టుకు సహకరించాలనటంతో మొదలుపెట్టి ప్రభుత్వం అనేక డిమాండ్లు పెట్టింది. మూడు డజన్లమంది 'ప్రత్యేక అధికారుల'ను తక్షణం నియమించడం అందులో ఒకటి. ఆ ప్రత్యేకాధికారులకు పాలస్తీనా అను కూల విద్యార్థులను గుర్తించి అవసరమైనప్పుడు అరెస్టుచేసే అధికారాలున్నాయి. విశ్వవిద్యాలయంలో ప్రాంతీయ అధ్యయనాల విభాగాన్ని పర్యవేక్షించే అధిపతిని నియమించాలన్న ప్రభుత్వ తాఖీ దును సైతం ఆమోదించింది. ఆ విభాగం సిలబస్‌ను నిశితంగా పరిశీలించి మార్పులు చేర్పులూ సూచిస్తుంది. ఇన్ని చేసినా ఆ విశ్వవిద్యాలయానికి విడుదల చేయాల్సిన 40 కోట్ల డాలర్ల నిధులనూ నిలిపివేసింది. విశ్వవిద్యాలయ తాత్కాలిక అధ్యక్షురాలు కత్రినా ఆర్మ్‌స్ట్రాంగ్ ప్రభుత్వ ఒత్తిళ్లకు తలొగ్గుతున్నారన్న విమర్శలు వెల్లువెత్తాయి. తాను తీసుకుంటున్న చర్యలను నిరసించిన విశ్వ విద్యాలయ ఆచార్యులకు ఇవి చిన్న చిన్న సర్దుబాట్లు మాత్రమేనని కత్రినా వివరించారు. అయినా నిధుల విడుదల జాడ లేకపోవటంతో కొలంబియా యాజమాన్యం ఆమెకు ఉద్వాసన పలికింది. హార్వర్డ్ విశ్వవిద్యాలయం సంగతికే వస్తే, తిరుగుబాటుకు తక్షణ మూల్యం 220 కోట్ల డాలర్ల గ్రాంటు, 6 కోట్ల డాలర్ల కాంట్రాక్టులు నిలిచిపోవటం. ఇవిగాక పన్ను మినహాయింపులు కూడా ఆపేస్తామని సర్కారు బెదిరిస్తోంది. నిజానికి మొదటే ప్రధాన యూనివర్సిటీలన్నీ ప్రభుత్వ బెదిరింపులను ముక్తకంఠంతో నిరసించాల్సింది. కానీ ఇప్పటికి కూడా ఎవరికి వారు ట్రంప్ కంట్లో పడకుంటే చాలన్నట్టు ప్రవర్తిస్తున్నారు. ఇప్పటికీ చాలా సంస్థలు గోడమీది పిల్లివాటంగా ఉంటున్నాయి. విశ్వవిద్యాలయాలపై సర్కారువారి సంపూర్ణ పెత్తనాన్ని అంగీకరించాలన్నది ట్రంప్ ఆంతర్యం. యూదు వ్యతిరేకత, వివక్ష విధానాల అమలు వంటి ఆరోపణలన్నీ పైకి చెబుతున్న కారణాలు. దీన్ని ఎంత త్వరగా గ్రహిస్తే అమెరికా విశ్వవిద్యాలయాలకు అంత మంచిది. ఇన్నాళ్లూ తాము బోధించిన విలువల కోసం నిలబడితేనే వాటి గౌరవమర్యాదలు కాస్తయినా నిలబడతాయి.

# నేలనడగటమే నేరమా..?



మాది ప్రజా ప్రభుత్వమంటూ జబ్బలు చరుచుకుంటున్న ప్రభుత్వాధినేతలు.. ప్రజలు, అందునా కడు పేదలకు నిలువనీడ లేకుండా చేస్తున్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ఇంటింటా సౌభాగ్యమంటూనే బీదాబిక్కీ కంటనీరొలికిస్తున్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో తాజాగా పేదల గుడిసెలపై పోలీసుల జులుం సర్కారు దాష్టీకానికి ప్రత్యక్ష నిదర్శనం. ప్రతీ పౌరుడికీ కూడు, గూడు, గుడ్డ కల్పించటమే తమ ధ్యేయమని చెబుతున్న పాలకులకు పేదల గోడు పట్టడం లేదు. గత గులాబీ సర్కారైనా.. నేటి హస్తం పార్టీ అయినా ఈ విషయంలో ఎలాంటి తేడా లేదు. డబుల్ బెడ్ రూం ఇండ్లు, ఇందిరమ్మ ఇండ్లంటూ ఊదరగొట్టటమే తప్ప ఆచరణలో ఆయా పథకాలు పేరు గొప్ప.. ఊరు దిబ్బ చందంగా ఉన్నాయి. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి నేటి వరకు పేదోడికి సొంతింటి కల కలగానే మిగిలి పోయింది. ఉమ్మడి రాష్ట్రం పోయి తెలంగాణ వస్తే తమకు సొంత గూడు దక్కుతుందనుకున్న సామాన్యుడి ఆశ అడియాశే అయింది. రాష్ట్రాన్ని పదేండ్లపాటు పాలించిన బీఆర్ఎస్ తెలంగాణ వ్యాప్తంగా మొత్తం 2,80,616 డబుల్ బెడ్ రూం ఇండ్లను నిర్మిస్తామని ప్రకటించింది. ఇందుకోసం రూ. 18,520 కోట్లను కేటాయిస్తామని హామీనిచ్చింది. కానీ ఆచరణలో డబ్బులు విడుదల చేయకపోవటంతో ఇండ్ల నిర్మాణాలు వివిధ దశల్లో ఆగిపోయాయి. కేసీఆర్ సర్కారు అనుకున్న లక్ష్యంలో యాభై శాతం కూడా పూర్తి కాలేదు. నిర్మాణాలు సక్రమంగా లేకపోవటం, నాసిరకం మెటీరియల్ వాడటంతో కట్టిన ఇండ్లు కూలిపోయే దశకు చేరుకున్నాయి. ఈ క్రమంలో 2023 డిసెంబరులో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం%?% ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్ హయాంలో చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని తిరిగి కొనసాగిస్తామని ప్రకటించింది. ఆ మేరకు ఎన్నికల మ్యానిఫెస్టోలో కూడా వాగ్దానం చేశారు. నియోజక వర్గానికి 3,500 చొప్పున 110 నియోజకవర్గాలకు మొత్తం 4.5 లక్షల ఇండ్లను నిర్మిస్తామని ఆనాటి పీసీసీ అధ్యక్షుడు, నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీనిచ్చారు. హస్తం పార్టీ అధికార పీఠమెక్కి 17 నెలలు గడిచిపోయాయి. ప్రజా పాలన కార్యక్రమం కింద రెండుమూడు దఫాలు అర్జీలు స్వీకరించటం పూర్తయింది. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, మంత్రులు, ఇతర ప్రజా ప్రతినిధుల రికమండేషన్లతోనే ఇండ్ల కేటాయిం పు జరుగుతోంది తప్ప అందులో పారదర్శకత లేదనే విమర్శలు కూడా వెల్లువెత్తాయి. మళ్లీ ఇప్పుడు పేదల్లో పేదలకే ఇందిరమ్మ ఇండ్లంటూ ఏలికలు సన్నాయి నొక్కులు నొక్కుతున్నారు. బేస్‌మెంట్ పూర్తి చేసిన వారికి తొలి విడతలో రూ.లక్ష ఇస్తామంటూ గృహ నిర్మాణ శాఖ మంత్రి సెలవిచ్చారు. కానీ ప్రస్తుతం పెరిగిన మెటీరియల్ ధరలతో ఈ మొత్తం దేనికి సరిపోతుందో ప్రభుత్వం వారే చెప్పాలి. పరిస్థితి ఈ విధంగా ఉంది కాబట్టే పేదలు తమ గూడును తామే వెతుక్కుంటున్నారు. పాలకుల హామీలకు, వారి చేతలకు పొంతన లేకుండా పోయింది కాబట్టే ఎర్రజెండాల అండతో ఖాళీ జాగాల్లో గుడిసెలేసుకుని జీవిస్తున్నారు. ఆ రకమైన అండతోనే మహబూబాబాద్‌లో మూడేండ్ల నుంచి రెండు వేల మంది పేదలు గుడిసెలేసుకుని కాలం వెళ్లదీస్తున్నారు. రెవెన్యూ, పోలీసు, మున్సిపాల్టీ అధి కారులు మూకుమ్మడిగా ఇరవైసార్లు దాడి చేసినా అదరకుండా, బెదరకుండా, వెనకడుగు వేయకుండా పోరాడుతున్నారు. అయినా కబ్జారాయుళ్లు, రియల్ ఎస్టేట్ పెద్దలకు కొమ్ముకాస్తున్న ప్రభుత్వం మరోసారి గుడిసెవాసులపై కన్నెర్రచేసింది. పిల్లలు, మహిళలు, వృద్ధులని కూడా చూడకుండా కర్కశంగా వ్యవహరించింది. గతంలోని గులాబీ సర్కార్ ఇలాంటి చర్యలకే పూనుకోగా ఎర్రజెండా ప్రతిఘటించింది. పేదలకు అండగా నిలిచింది. పేదలపై పెట్టిన కేసులు ఎత్తేయాలనీ, గుడిసెవాసులకు పట్టాలిచ్చి, ఇండ్లు నిర్మించి ఇవ్వాలని నేటి ముఖ్యమంత్రి రేవంత్‌కు సైతం వినతిపత్రాలిచ్చింది. కేసులెత్తేయటంపై హామీనిచ్చిన సీఎం, పట్టాలపై మాత్రం పెదవి విప్పలేదు. కాగా మరోసారి పేదలపై ఖాకీలు దాష్టీకాన్ని ప్రదర్శించటం గమనార్హం. ఒకవైపు ఛత్తీస్‌గఢ్, జార?ండ్, ఒరిస్సా తదితర రాష్ట్రా ల్లోని అటవీ ప్రాంతాల్లోగల విలువైన ఖనిజ సంపదపైన కన్నేసిన కేంద్రం అక్కడ మావోయిస్టుల బూచి చూపి అరాచకాన్ని సృష్టిస్తోంది. తద్వారా అమాయక గిరిజనులను అక్కడి నుంచి వెళ్లగొట్టి, ఆ సంపదను కార్పొరేట్ గద్దలకు కట్టబెట్టేందుకు కుట్రలు పన్నుతోంది. మరోవైపు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను తనఖా పెట్టేందుకు, అవసరమైతే తెగనమ్మేందుకు రాష్ట్ర ప్రభుత్వం శరవేగంగా పావులు కదుపుతోంది. పాలకుల విధానాలు ఈ విధంగా ఉన్నప్పుడు పేదోడికి జానెడు జాగా ఎక్కడ దొరుకుతుంది..? బీదాబిక్కీకి ఇండ్లు, ఇంటి జాగాలు దక్కాలంటే పోరుబాటే మార్గం.

# న్యాప్టికే నోబెల్ ప్రైజ్



ఇంతకుముందు అమెరికాను గురించి ప్రపంచం అనుకున్న భావనలన్నీ తప్పని తేల్చేశాడు. ప్రపంచంలో ఆర్థికంగా నెంబర్ వన్ స్థానంలో ఉన్న అమెరికా ప్రపంచ దేశాల వనరులన్నిం టినీ కొల్లగొడు తుందని జనం ఇంతవరకు భ్రమపడ్డారు. నిజానికి ప్రపంచమే అమెరికాను కొల్లగొడుతున్నదని ఈయన తన మేధాశక్తితో కనిపెట్టాడు. లేకపోతే అమెరికా లాంటి బల సంపన్న దేశం ప్రపంచంలోనే దేశాలన్నిటితో వాణిజ్య లోటు కలిగి ఉండటం ఏమిటీ అనేది ఆయన ప్రశ్న. అమెరికాను ప్రపంచం ఎలా దోచుకుంటూ ఉన్న దంటే ప్రపంచంలోని ప్రజలందరూ కూడా అమెరికాకు వచ్చి ఆ దేశాన్ని కొల్లగొట్టుకు పోదాం అని చూసేవాళ్ళే. చదువు పేరు చెప్పి వచ్చేవాళ్ళు, వర్కు పర్మిట్లని వచ్చే వాళ్ళు, దొంగచాటుగా సరిహద్దులు దాటి వచ్చేవాళ్ళు, సమయం గడిచిపోయినా అమెరికాలోనే తిష్ట వేసేవాళ్లు. వీళ్ళందరూ అమెరికా సంపదను దోచుకుని పోవటానికి వచ్చినవాళ్లే. నయానో, భయానో వీరిని సాగనంపకపోతే, వీరి దోపిడీకి అమెరికా ముష్టిదేశంగా మిగిలిపోతుంది. సామ్రాజ్యవాదం దేశం అంటే ఇప్పుడు ఈయన నిర్వచనం ఆ పద్ధతిలో దోపిడీకి గురయ్యే దేశంగా మార్చాలం టున్నాడు. నిజంగా ఇటువంటి ఆలోచనాపరుడు ఉద్భవించటం మన కాలం చేసుకున్న అదష్టం. అంతేకాదు, ఇతను అంతర్జా తీయ వ్యాపారంలో కొత్త టారీఫ్ ఫార్ములా కని పెట్టాడు. వాణిజ్యలోటు ఉన్న దేశాలు ఆదేశాల నుంచి లోటును ఎలా భర్తీ చేసు కోవాలో చాలా సులువైన ఫార్ములాని కని పెట్టాడు. ఒక దేశం నుంచి ఎగుమతి అయ్యే సరుకుల విలువ నుంచి దిగుమతి అయ్యే సరుకుల విలు వను తీసేసి, దానిని దిగుమతయ్యే సరుకుల విలువతో భాగించి, తిరిగి దానిని రెండు చేత భాగిస్తే వచ్చేదే టారిఫ్. వాణిజ్య లోటు దేశంలోకి దిగిపోతే సరుకులు విలువను మళ్ళీ రెండుతో భాగించాలి. అదే టారిఫ్ రేట్ అవుతుంది. ఈ సింపుల్ ఫార్ములాని చూసి ఆర్థికవేత్తలు పక్కకు తిరిగి నవ్వుకోవచ్చు. కానీ ఏ కొత్త ఆవిష్కరణను ప్రజలు అబాసుపాలు చేయకుండా ఉన్నారు గనుక. అన్ని సూత్రాలకి మినహాయింపులు ఉన్నట్టే, దీనికీ ఉన్నాయి. ఈ సూత్రం చైనాతో నడవదు. అది కమ్యూనిస్టు దేశం కదా. అందుకని ఫార్ములాలో రెండు చేతే భాగించటం కాక 10 చేత హెచ్చించాలి.ఈ ఒక్క కాన్సెప్ట్‌తో ప్రపంచ బ్యాంకు, ఐఎంఎఫ్, డబ్ల్యూటీవోలు ఉత్త చెత్త అని మూలకు తోసేశాడు. ఎక్కడ నేర్చుకున్నాడోగానీ ఈ ఆర్థిక సూత్రాలు, ఈయనే లేకపోతే ఆ పనికిరాని చెత్తనే పట్టుకుని మనం వేలాడుతుండేవాళ్ళం. దేశ పౌరసత్వాన్ని అమ్మటం అనే కాన్సెప్ట్‌ను ఎంత సమర్థవంతంగా అమలు చేయాలనుకుం టున్నాడు అని చూస్తే ఈయన ముందు మార్క్సిస్టు ఆర్థికవేత్తలు దేనికి పనికి వస్తారు? 50 లక్షల డాలర్లతో అమెరికా పౌరసత్వం పొందవచ్చు. మానవసంబంధాలు అన్ని ఆర్థిక సంబంధాలే అనే మార్క్స్ సూత్రీకరణను దేశానికి, దేశ పౌరులకు మధ్య ఉండే సంబంధానికి ఎంత చక్కగా అన్వయించాడు. ఈయనకు నోబెల్ ప్రైజ్‌కు ఎంపిక చేసినం దుకు సంప్రదాయ ఆర్థిక వేత్తలు, వామపక్ష ఆర్థికవేత్తలు విమర్శించవచ్చు. తన అర్థం లేని ఆర్థిక విధానాలతో ప్రపంచాన్ని మరో ఆర్థిక సంక్షోభంలోకి తోస్తున్నాడని ఆరోపించవచ్చు. ఇటువంటి సిల్లీ ఆరోపణలు పట్టుకుని మనకాలపు మేధావిని గుర్తించకుండా ఉండలేము అని నోబెల్ కమిటీ అభిప్రాయ పడ్డది. ఆర్థికరంగంలో నోబెల్ ప్రైజ్‌కు ఈయననే ఎంపిక చేసినట్టు కమిటీ బహిరంగంగా ప్రకటించలేదు. అయినా అభిజ్ఞ వర్గాల ద్వారా ఈ సంగతి తెలుసుకున్న ఒక విలేకరి నోబెల్ ప్రైజ్ అందుకోబోయే ఆ మేధావి స్పందన ఏమిటీ అని ప్రశ్నించాడు. బూతుమాట లేకుండా స్పందించమని కూడా ఆ విలేకరి మరీ మరీ అడిగాడు. దానికి ఆ మేధావి స్పందన అతను నోరంతా వికారంగా తెరిచి చెప్పిన మాటలు వినండి- "నాప్టీ, నోబెల్ ప్రైజ్ నాకిస్తే గౌరవం పెరిగేది నాకు కాదు, నోబెల్ ప్రైజ్ కే"ఈ రకంగా ఆర్థిక రంగానికి నోబుల్ ప్రైజ్ ఎంపిక అయిపోయింది. మరి పీస్ (శాంతి) నోబుల్ ప్రైజ్‌కు బెంజమెన్ నెతన్యాహును ఎంపిక చేస్తే బాగుంటుందని కమిటీ ఆలోచిస్తున్నట్టు వార్త. శుభం.

ఆర్థిక రంగంలో నోబెల్ బహుమతికి ఈ ఏడాది ఇంకెవరి పేరును ప్రతిపాదించనవసరం లేదని నోబెల్ కమిటీ బహిరంగంగా ప్రకటిస్తే బాగుంటుంది. అత్యంత ప్రతిష్టాత్మకమైన నోబెల్ బహుమతికి ఆర్థిక రంగంలో అర్హత పొందిన వ్యక్తిని నోబెల్ కమిటీ ఇప్పటికే ఎంపిక చేసి ఉంది, కనుక ఎవరి పేరు కమిటీ ముందుకు వచ్చినా అది నేరుగా చెత్తబుట్టకే. ఆర్థిక రంగంలో, అందులోనూ అంతర్జాతీయ వాణిజ్యంలో విప్లవాత్మక ఆవిష్కరణలు చేసిన ఆ వ్యక్తికి గాక మరొకరికి ఇచ్చే అవకాశమే లేదని కమిటీ అభిప్రాయపడ్డది.. పొరపాటున వేరే ఇంకెవరికైనా ఇచ్చినా ప్రపంచ పౌరులు అంగీకరించే ప్రసక్తి ఉండదు. కనుక ఆ వ్యక్తికి ఇవ్వకపోతే నోబుల్ ప్రైజ్ కమిటీ ప్రతిష్టకే నష్టం. విమర్శలు ఎదుర్కోవటం కమిటీకి ఇష్టం లేదు. ఇంతకీ నోబెల్ ప్రైజ్ కొట్టే ఆ ఆర్థిక వేత్త ఎవరో ఊహించండి. కరెక్ట్. మీ ఊహ కరెక్టే! ఆ వ్యక్తి అమెరికాను మరోసారి గొప్పగా చేయాలని తన యావత్ మేధాశక్తిని ధారపోస్తున్నాడు.

